

నోరు లేని మేకల్నే బలి ఇస్తారు.
సింహాల్ని బలివ్వరు, గుర్తించుకోండి.
- డా. బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం ✍

www.Janaswaram.com

## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు వారపత్రిక ద్వారా తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్నీ కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి.

మా మెయిల్ ఐడి : janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 9642067900

సంపుటి : 1 సంచిక : 145 ఎడిటర్ : నరేష్ సాకే వార సంచిక : ( 06 - 05 - 2023 ) పేజీలు : 9

## అకాల వర్షాలతో కుదేలైన రైతులను ఆదుకోవాలి : పవన్ కళ్యాణ్

న్యూస్ ( జనస్వరం ) : రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాలతో రైతాంగం నష్టాల పాలైంది. ప్రాథమిక అంచనా మేరకు 3 లక్షల ఎకరాలలో వ్యవసాయ, ఉద్యాన పంటలు దెబ్బ తిన్నాయని సమాచారం అందుతోంది. వరి, మామిడి, మొక్కజొన్న, అరటి, మిరప రైతులు ఆవేదనలో ఉన్నారు. వారికి అండగా నిలిచి ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. దెబ్బ తిన్న పంటల గణనను సత్వరమే చేపట్టి, మానవతా దృక్పథంతో నష్ట పరిహారాన్ని చెల్లించాలి. వరి సాగు చేసిన రైతులను ఈ వర్షాలు తీవ్రంగా దెబ్బ తీశాయి.

ధాన్యం కొనుగోలు పకడ్బందీగా సాగటం లేదు. గోదావరి జిల్లాల్లో సాగు చేసిన జయ రకం (బొండాలు) ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం మీనమేషాలు లెక్కించడంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. ఆర్బీకేల్లో తీసుకోకపోవడం వల్ల బస్తాకు రూ.300 నష్టంతో మిల్లర్లకు అమ్ముకోవాల్సి వస్తోంది. ప్రభుత్వ వైఖరి మూలంగా కష్టపడిన రైతు నష్టపోతున్నాడు. దళారులు, మిల్లర్లు లాభపడుతున్నారు. అదే విధంగా మామిడి నేల రాలిపోయింది. మొక్క జొన్న కూడా మొలకెత్తిపోతోంది. ఈ రైతులకి భరోసా ఇవ్వాలి.



• ప్రత్యేక పాలసీ తీసుకొస్తాం

ప్రకృతి విపత్తులతో నష్టపోయే రైతులు, ముఖ్యంగా కౌలు రైతుల వేదన కళ్ళారా చూశాను. నివర్ తుఫాను వల్ల నష్టపోయిన రైతులను వారి పొలాల్లో, కళ్ళాల్లో కలిసినప్పుడు వారుపడ్డ బాధలు తెలుసుకున్నాను. కౌలు రైతు భరోసా యాత్రలో వారి ఆవేదన విన్నాను. ప్రకృతి విపత్తుల మూలంగా పంటలు కోల్పోతున్న రైతులను ఆదుకొనేందుకు ప్రత్యేక విధానాన్ని తీసుకువస్తాం. దీనిపై రైతు ప్రతినిధులు, వ్యవసాయ ఆర్థికవేత్తలతో చర్చిస్తున్నాం అని జనసేనాని వివరించారు.



డిఎస్పీల బదిలీలను వ్యతిరేకిస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు–తిప్పి పంపుతున్న వైనం!!



సీఎం గాల్లో ప్రయాణిస్తుంటే హైవే మీద వాహనాలను నిలిపివేసిన పోలీసులు!!

## టీటీడీ స్వయంపాలక క్షేత్రంగా ఉండాలనేది కోట్లాది మంది భక్తుల ఆకాంక్ష

* **ఆలయానికి చెందిన ఆస్తులన్నీ అందినంత వరకూ దోచుకుంటున్నారు**
* **కాగితాలకే పరిమితమైన స్వయం ప్రతిపత్తి గురించి బహిరంగ చర్చ జరగాలి**
* **దేవస్థానం నిర్వహణలో ఖచ్చితమైన జవాబుదారీతనం ఉండాలి**
* **జనసేన ప్రభుత్వంలో విభిన్న వర్గాల అభిప్రాయానికి ప్రాధాన్యమిస్తాం**



న్యూస్ ( జనస్వరం ) : ప్రభుత్వాలు మారినప్పుడల్లా తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణ వ్యవహారాలలో ఆయా పార్టీల నాయకుల అజమాయిషీ పెరగడం, తమ ప్రభుత్వమే అనే ధీమాతో అయిదేళ్ల పాలనలో అందినంత సొమ్ములు దోచుకోవడం అనాదిగా చూస్తూనే ఉన్నామని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కానుకల రూపంలో ప్రతీ రోజు వస్తున్న కోట్లాది రూపాయల ఆదాయంపై లెక్కా పత్రం లేకుండా పోతోంది. ఎన్నో శతాబ్దాల ప్రఖ్యాతి గాంచిన తిరుమల పుణ్య క్షేత్రానికి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనేక ఎకరాల భూములు, టన్నుల కొద్దీ బంగారం, ఇతర ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నాయి. గంజాయి, సిగరెట్, గుట్కా, మద్యం లాంటివి తిరుమల కొండపై యధేచ్ఛగా విక్రయించడం ఆలయ ధర్మానికి విరుద్ధం. కొండపై మాదక ద్రవ్యాలు దొరికినప్పుడల్లా నిర్లక్ష్యంతో చేతులు దులుపుకుంటున్నారు తప్ప వాటిని అరికట్టే విషయంలో లోపం కనబడుతోంది. విభిన్న రకాల ధార్మిక సంస్థలు దాదాపుగా ఆయా సంస్థల స్వయం ప్రతిపత్తితోనే నిర్వహించబడతాయి. హిందూ మతానికి చెందిన దేవాలయాలు, ధార్మిక సంస్థలు చాలా వరకు దేవాదాయ శాఖ పరిధిలో నిర్వహించబడుతున్న కారణంగా కొన్ని సందర్భాల్లో హిందూ విద్వేషకులు మదమెక్కి హిందూ దేవాలయాలపై దౌర్జన్యం ప్రదర్శిస్తున్నారు. దీని వలన కొంతమంది హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం స్వయం ప్రతిపత్తి అనేది కాగితాలకే పరిమితమైంది తప్ప ఆచరణలో ఆ ఊసే కనిపించడం లేదు. తిరుమల తిరుపతి దేవస్థానం స్వయం ప్రతిపత్తి పాలన గురించి బహిరంగ చర్చ జరగాల్సిన అవసరం ఉన్నది. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణలో ఖచ్చితమైన జవాబుదారీతనం ఉండాల్సిందే. ఎన్నో వేల సంవత్సరాలుగా అనేక రకాల దాడులను ఎదుర్కొంటూ స్వతంత్రంగా, సజీవంగా నిలబడిన సనాతన ధర్మంను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడికి ఉన్నది. జనసేన ప్రభుత్వ పాలనలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముఖ్యమంత్రిగా టీటీడీ ధర్మకర్తల మండలి, హిందూ ధార్మిక సంస్థలు, అత్యధిక మంది భక్తుల అభిప్రాయాలను సేకరిస్తాం. స్వయంపాలన అన్నదే విభిన్న వర్గాల అభిప్రాయం అయితే ఇంతకాలం కాగితాలకే పరిమితమైన స్వయం ప్రతిపత్తి అనేది ఎలా ఉంటుందో ఆచరణలో చేసి చూపిస్తామని నాగబాబు స్పష్టం చేశారు.

## పని చేయని బటన్లు ఎన్ని నొక్కితే ఏం ప్రయోజనం?

• వసతి దీవెన, విద్యా దీవెన బటన్లు నొక్కినా నిధులు ఇవ్వలేదు
• విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేస్తున్నా పట్టని వైసీపీ సర్కార్
• వేల మంది విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం



సంక్షేమ పథకాలు అందిస్తున్నాం... బటన్లు నొక్కి డబ్బులు వేస్తున్నాం అని ప్రజలను మోసం చేయడంలో వైసీపీ పాలకులు సిద్ధహస్తులు అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటనలో విమర్శించారు. వీళ్ళ తప్పుడు ప్రకటనలు, విధానాల వల్ల ప్రజలు.. ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ఖజానాను దివాళా తీయించేసిన ఘనత ఘనులు జగన్ రెడ్డిదే. పథకాలకు సొమ్ములు లేవని తెలిసీ బటన్లు నొక్కడం జనాన్ని మభ్యపెట్టడమే. పని చేయని బటన్లు ఎన్ని నొక్కితే ఏం ప్రయోజనం ముఖ్యమంత్రి గారూ! పాలకుడి దివాళాకోరుతనం మూలంగా- విద్య, వసతి దీవెనలు వచ్చేశాయనుకొన్న విద్యార్థులు ఇప్పుడు అగచాట్లు పడుతున్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చే సమయంలో అసలు విషయం బయటపడింది. ట్రిపుల్ ఐటీలకు చెందిన 4 వేల మంది విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిచిపోయాయి. బకాయిలు చెల్లిస్తేనే సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పడంతో విద్యార్థులు ఆందోళనలో ఉన్నారు. ట్రిపుల్ ఐటీలతోపాటు ఇతర ఇంజినీరింగ్ కాలేజీల విద్యార్థులు సైతం ఇలాంటి ఇక్కట్లే పడుతున్నారు. ఉద్యోగాల్లో చేరాల్సిన వాళ్ళు, తదుపరి చదువులకు వెళ్లాల్సిన వాళ్ళు తమ భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని బాధపడుతున్నారు. ఈ వాస్తవాలు తెలిసి కూడా వైసీపీ సర్కారు నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. శ్రీ జగన్ రెడ్డి తక్షణమే పని చేసే బటన్లు నొక్కి బకాయిలు చెల్లించి విద్యార్థులు రోడ్డున పడకుండా చూడాలి. జనసేన పార్టీ విద్యార్థుల పక్షాన నిలిచి వారి కోసం పోరాడుతుందని శ్రీ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

**మీ ఏరియాలో జరిగే కార్యక్రమాలు, పోరాటాలు, తదితర కార్యక్రమాలను జనస్వరం వెబ్ మీడియా, న్యూస్ పేపర్ నందు పబ్లిష్ చేయాలనుకుంటే ఈ నెంబర్ కు 9642067900 ( వాట్సప్ ) కు పంపండి.**

## ఎడిటోరియల్

# మట్టినీ వదలని మాఫియా!

*** రాష్ట్రవ్యాప్తంగా అక్రమ తవ్వకాలు**
*** వేలాది కోట్ల రూపాయలు హాంఫట్**
*** ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం**
*** వైకాపా నేతల అండదండలు**
*** నోరుమెదపని అధికార గణం**
*** అర్థరాత్రులు సైతం ఆగని రవాణా**



గంజాయి మాఫియా... డ్రగ్స్ మాఫియా... మద్యం మాఫియా... బియ్యం మాఫియా... ఇసుక మాఫియా... గనుల మాఫియా...

వైకాపా ప్రభుత్వం హయాంలో ఎక్కడ చూసినా మాఫియా రాజ్యమే. అనధికారికంగా వనరులను దోచుకోవడం, అక్రమంగా వేలాది కోట్ల రూపాయలను కొల్లగొట్టడం అడుగడుగునా కనిపిస్తున్న సత్యమే. ఇప్పుడు ఈ మాఫియాల జాబితాకి మరో అంశం కూడా తోడైంది.

అదే మట్టి మాఫియా!

పైకి చూస్తే ఏదో పని కోసం మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని అనిపిస్తుంది. తరచి చూస్తే భారీ ఎత్తున జరుగుతున్నాయని అర్థమవుతుంది. ఆరా తీస్తే అదంతా అక్రమంగా జరుగుతున్న దందా అని బోధపడుతుంది. ఇంకా లోతుగా పరిశీలిస్తే ఈ వ్యవహారం వెనుక వైకాపా నేతల అండదండలు ఉన్నాయని తేటతెల్లమవుతుంది. అందుకే ఎక్కడా రెవెన్యూ అధికారులు పట్టించుకోరు. పోలీసు అధికారులు నోరు మెదపరు. ఎక్కడైనా, ఎవరైనా నిలదీసినా ప్రయోజనం ఉండదు. ఫిర్యాదు చేసినా ఫలితం ఉండదు.

రైళ్లలో ప్రయాణిస్తూ కిటికీలోంచి బయటకి చూసినా, బస్సులలో వెళుతూ అటూ ఇటూ చూసినా, ఏ వాహనంపై ఎక్కడికి వెళుతున్నా... అందరికీ సర్వసాధారణంగా కనిపిస్తున్న దృశ్యం ఒకటే. దూరంగా భారీ క్రేన్లు మట్టిని తవ్వి పోస్తుంటాయి. ఆ పక్కనే లారీలు, ట్రక్కులు మట్టితో నిండిపోతూ ఉంటాయి. రోడ్లపై మట్టి నింపుకున్న వాహనాలు యధేచ్ఛగా తిరుగుతూ ఉంటాయి. అంతక్రితం మైదానంలా ఉండే ప్రాంతాలు పెద్ద పెద్ద గోతులతో, లోయల్లాగా కనిపిస్తూ ఉంటాయి. ఇక కొండలైతే ఎవరో అంటకత్తెర వేసి బోడిగుండు కొట్టించినట్టు దర్శనమిస్తాయి.

అది పోరంబోకు స్థలం కావచ్చు... చెరువు కావచ్చు... కాల్వ గట్టు కావచ్చు... దేవస్థానం భూమి కావచ్చు... గుట్ట కావచ్చు... మాన్యం కావచ్చు... అభయారణ్యం కావచ్చు... ఆఖరికి కొండలు కూడా కావచ్చు... అన్నింటి దగ్గరా మట్టి తవ్వకాలే కనిపిస్తాయి. తెలియని వారికి ఇదంతా చూస్తే... 'ఎక్కడ చూసినా ఏవో నిర్మాణ పనులు జరుగుతున్నాయే!' అనిపిస్తుంది. కానీ విషయం తెలుసుకుంటే అర్థమవుతుంది... 'ఇదంతా భారీ అక్రమ వ్యాపారం' అని! మట్టి మాఫియా విశ్వరూపం అని!! వైకాపా నేతలే పరోక్షంగా ఈ మట్టిని భోంచేస్తున్నారని!!!

ఇలా సాగుతున్న ఈ అక్రమ మట్టి వ్యాపారం విలువ ఎంతో తెలుసా?

ఏకంగా ఆరు వేల కోట్ల రూపాయలకు తక్కువగా ఉండదని అంచనా!

ఇందువల్ల ప్రభుత్వ ఖజానాకు ఎంత మేరకు గండి పడుతోందో తెలుసా?

దాదాపు రెండున్నర వేల కోట్ల రూపాయల సీనరేజి పన్ను ఆదాయమని అంచనా!

రాష్ట్రంలోని 13 జిల్లాల్లో ఇలా అక్రమంగా తవ్వేసిన మట్టి పరిమాణం ఎంతో తెలుసా?

లక్షలాది, కోట్లాది ఘనపు మీటర్లు ఉంటుందని అంచనా!

### * అంతటా ఆరగింపే...

ఇక్కడా అక్కడా అని కాదు... రాష్ట్రంలో ఎక్కడ చూసినా మట్టిని ఆరగిస్తున్న అక్రమ నేతల ఆగడాలే కనిపిస్తున్నాయి. మచ్చుకి చూస్తే... కృష్ణా జిల్లా పోలవరం గట్టు, కొత్తూరు తాడేపల్లి భూములు, విశాఖ ఎర్రమట్టి దిబ్బలు, పశ్చిమ గోదావరి జిల్లా నారప్ప చెరువు, అనంతపురం జిల్లా చెన్నకేశవస్వామి ఆలయ మాన్యం, అమరావతి రోడ్లు, కర్నూలు జిల్లా జగన్నాథ గట్టు, ప్రకాశం జిల్లా యరజర్ల, మర్లపాడు కొండలు, కాకినాడ జిల్లా రామేశ్వరం మెట్ట... ఇలా అనేక చోట్ల ప్రకృతి వనరులను... తవ్వి పోస్తున్నారు. తరలించుకు పోతున్నారు. అమ్ముకుంటున్నారు. సొమ్ము చేసుకుంటున్నారు. కళ్లెదుటే బాహాటంగా దోచుకు తింటున్నారు.

అధికార పార్టీకి చెందిన కొందరు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, స్థానిక నేతల ఆధ్వర్యంలోనే ఇదంతా సాగుతోందనేది బహిరంగ రహస్యమే. అయితే ఎవరి పేరూ బయటకి కనిపించదు. బినామీ వ్యక్తులే ఇదంతా నడిపిస్తూ ఉంటారు. వాళ్ల దగ్గర ఏవేవో అనుమతి పత్రాలు కూడా ఉంటాయి. అయితే వాటిలో కనిపించే అనుమతుల పరిమితులు వేరు... వాళ్లు తవ్వుకు పోతున్న మట్టి పరిమాణం వాస్తవాలు వేరు. ఉదాహరణకు ఏ చెరువుకో పూడిక తీయించడానికి ఏ రెండు మూడు అడుగు లోతు వరకో అనుమతిని పైకి చూపిస్తారు. కానీ లోపాయికారీగా ఆ చెరువులో 20, 30 అడుగుల లోతు వరకు తవ్వుకుపోతుంటారు. ఫలితంగా రాష్ట్రంలో అనేక చోట్ల పెద్ద పెద్ద లోయల్లాంటి గోతులతో వేలాది ఎకరాల భూములు కనిపిస్తున్నాయి. చెరువు కట్టలు, పంట కాల్వల కట్టలు, సాగునీటి సరఫరా జరిగే గట్లు కూడా ఈ తవ్వకాల వల్ల బలహీనపడుతున్నాయి. మట్టి, గ్రావెల్‌లకు రహదారుల నిర్మాణంలోను, స్థిరాస్తి వెంచర్లలోను, స్థలాల చదును పనులలోను, ఇసుక బట్టీలలోను భారీ గిరాకీ ఉంటుంది. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా తవ్వి తరలిస్తున్న మట్టి అక్రమ అమ్మకాల ద్వారా వైకాపా నాయకులు, మాఫియా నేతలు రోజుకు లక్షలాది రూపాయలను జేబులో వేసుకుంటున్నారనేది అతిశయోక్తి కానేకాదు.

### * నిబంధనలకు నీళ్లు...

ఏ పోరంబోకు స్థలంలోనో, ప్రభుత్వ భూముల్లోనో, పట్టా భూముల్లోనో మట్టి తవ్వకాలు జరపాలంటే గనుల శాఖ ఉప సంచాలకుని అనుమతి తీసుకోవాలి. ఆయా ప్రాంతాలకు చెందిన తహసీల్దారు కార్యాలయం నుంచి నిరభ్యంతర పత్రం తీసుకొస్తేనే అందుకు అవకాశం ఉంటుంది. ఆ దరఖాస్తుపై అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆయా ప్రాంతాలు కొన్ని నింబంధనలకు లోబడి మట్టి తవ్వకాలకు అనుకూలమని భావిస్తేనే అనుమతి లభిస్తుంది. పరిమితమైన కొన్ని రోజులకు మాత్రమే ఇచ్చే ఈ పర్మిట్ల ఆధారంగా జరిగే తవ్వకాలకు గాను, ఒక ఘనపు మీటరు మట్టికి రూ. 45 సీనరేజి, రూ. 45 కన్సిడరేషన్ ఫీజు, సీనరేజిపై 30 శాతం జిల్లా ఖనిజ నిధికి, ఖనిజాన్వేషణ ట్రస్టుకు 2 శాతం, ఆదాయ పన్ను 2 శాతం... ఇలా ప్రభుత్వానికి రూ. 104 వరకు చెల్లించాల్సి ఉంటుంది. పట్టా భూమిలో ఆరు మీటర్ల లోతు వరకే తవ్వాలి. ఆ మట్టిని పొలాల చదునుకు వాడాలి. ప్రభుత్వ అవసరాలకు మట్టి తవ్వాలన్నా అనుమతి పరిమితంగా 90 రోజుల వరకే ఉంటుంది. అదే వ్యాపార అవసరాలకైతే ఈ-వేలంలో పాల్గొని ఐదేళ్ల కాలానికి లీజుకు తీసుకోవచ్చు. అయితే 'వడ్డించేవాడు మనవాడైతే, ఏ పంక్తిలో కూర్చున్నా పరవాలేదు' అనే సామెతలాగా స్వయంగా వైకాపా నేతలే కథ నడిపిస్తున్నప్పుడు, అనుమతులకు కొదవేం ఉంటుంది? ఒకవేళ ఆ అనుమతులను ఉల్లంఘించినా ఢోకా ఏముంటుంది? ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఇదే జరుగుతోంది. నిబంధనలకు నీళ్లొదిలి అక్రమంగా తవ్వుకుపోతున్న ఈ మట్టి మాఫియా ద్వారా అధికారులకు కూడా ముడుపులు ముడుతుంటాయి. అందుకే ఎక్కడా ఎలాంటి తనిఖీలు ఉండవు. అడపా దడపా ఒకటో అరా కేసులు పెట్టినా ఆ తతంగమంతా తూతూ మంత్రమే. ఆ అక్రమ తవ్వకం దారులు మళ్లీ అదే చోట అదే విధంగా యధేచ్ఛగా తవ్వకాలు మొదలెడతారు.

### *అక్రమాల అడుగుజాడలివిగో...

శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలో అక్కయ్యపాలెం కొండపై కేవలం ఆరు ఎకరాల్లో తవ్వకాలకు అనుమతులు పొంది, ఏకంగా 105 ఎకరాల్లో విస్తరించి ఉన్న మొత్తం కొండను కొల్లగొట్టేశారు. బూర్జ మండలం కందికొండ దగ్గర ఎర్రమట్టి కోసం 30 అడుగుల లోతు వరకు తవ్వేశారు. అనేక చెట్లను కూల్చేశారు. పాతపట్నంలోని కేజీబీవీ పాఠశాల ఉన్న కొండ ప్రాంగణాన్ని ఖాళీ చేశారు. పార్వతీపురం జిల్లా పీఎన్ బొడ్డవలస సమీపంలో కొండ పోరంబోకును తవ్వేశారు. పలాస కాశీబుగ్గ పట్టణాల్లో తుపాను బాధితుల ఇళ్ల వెనుక కొండను తవ్వేసి లోయగా మార్చేశారు.

* తూర్పుగోదావరి జిల్లాకు చెందిన ఓ మంత్రికైతే సొంతింటి కోసం మట్టి తవ్వుకునే వాళ్లు కూడా కప్పం కట్టాల్సిందే. పెద్దాపురం దగ్గర రామేశ్వరం మెట్టలో దళితులకు అసైన్ చేసిన 570 ఎకరాలతో పాటు, మరో 350 ఎకరాల్లోని ఎర్రమట్టి కొండల్ని కొల్లగొట్టారు.

* పోలవరం కుడి, ఎడమ కాల్వల గట్లను ఎడాపెడా తవ్వేశారు. విజయవాడ నుంచి బాపుల పాడు మండలం వరకు 30 కిలోమీటర్ల మేర ఇరవై అడుగుల లోతు తవ్వేస్తున్నారు.

* విజయవాడ శివారు కొత్తూరు తాడేపల్లిలో అసైన్డ్, అటవీ, పోరంబోకు భూములు 150 ఎకరాల్లో కొన్ని మీటర్ల లోతు వరకు మట్టిని తవ్వి తరలించేశారు.

* కొండపల్లి అభయారణ్యంలో దాదాపు రూ. 100 కోట్ల విలువైన గ్రావెల్‌ను తవ్వేశారు.

* ఏలూరు జిల్లా ఉంగుటూరులో 120 ఎకరాల చెరువు నుంచి పూడికతీత పేరుతో వైకాపా నేత ఒకరు ఏకంగా దాదాపు 13 వేల ట్రక్కుల మట్టిని తరలించారు. పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం, విజయనగరం జిల్లా గుట్యాడలో వందలాది చెరువుల్లో అనుమతి లేకుండానే మట్టిని తవ్వేసి తినేశారు.

* తిరుపతి జిల్లా నాయుడు పేట మండలం కోడేరు అడవుల్లోంచి మట్టిని టిప్పర్లతో బహిరంగంగానే తరలించేస్తున్నారు. దుర్గసముద్రం దగ్గర కొండను తొలిచేశారు.

* విజయనగరం జిల్లా తోటపల్లి జలాశయం ప్రధాన కుడి కాల్వ వెంబడి 12.5 మీటర్ల ఎత్తులో ఉండే మట్టి కరకట్టలు చాలా వరకు ఇప్పుడు కనిపించడంలేదు.

* నెల్లూరు జిల్లా ఆత్మకూరు నియోజకవర్గంలో సోమశిల ఉత్తర కాల్వకు పక్కనే గ్రావెల్ తవ్వుకుపోతున్నారు.

* బాపట్ల జిల్లా నగరం మండలం కమ్మవారిపాలెం నుంచి నిజాంపట్నం పాలరేవు వరకు 10 కిలోమీటర్ల మేర మురుగునీటి కాల్వల గట్లను యంత్రాలతో తవ్వేసి మట్టి తరలించారు.

* ప్రకాశం జిల్లా పాత సింగరాయకొండలోని నరసింహస్వామి దేవస్థానానికి చెందిన 50 ఎకరాల్లో 15 మీటర్ల లోతు వరకు ఎర్రమట్టిని తవ్వి తీసుకుపోయారు.

* ఎన్టీఆర్ జిల్లా భీమవరంలోని కొంగర మల్లయ్య దేవస్థానం గుట్టపై 3.82 హెక్టార్లలో తవ్వకాలకు అనుమతి పొంది, కొండ మొత్తం తొలిచేశారు. దీనివల్ల 155 ఎకరాల విస్తీర్ణంలోని కొండ వెను భాగం మొత్తం రూపురేఖలే మారిపోయాయి. విస్సన్నపేట మండలం కొండపర్వలోని మల్లయ్యస్వామి గుట్టపై దేవాలయం, నవగ్రహ మండపం పక్కనే మట్టిని కూడా తవ్వేశారు.

ఇలా... పట్టి చూస్తే మట్టిని స్వాహా చేస్తున్న మహా మాయగాళ్ల అడుగుజాడలు అడుగడుగునా కనిపిస్తున్నాయి.

ఇలాగే కొనసాగితే కొన్నాళ్లకు...

కొండలు బోడిగుళ్లవుతాయి! మైదానాలు లోయలవుతాయి! భూములు నిలువెత్తు గోతులువుతాయి! పచ్చని పరిసరాలు కనుమరుగవుతాయి!

Source : - జనసేన అస్త్ర ఆప్

# మిర్చి కల్లాల పరిశీలించిన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు



**దాచేపల్లి ( జనస్వరం )** : నగర పంచాయతీ ఏరియాలో రైతులు ఎండబెట్టిన మిర్చి కల్లాల పరిశీలించిన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు. గాదె మాట్లాడుతూ ఈ అకాల వర్షాల వల్ల రైతుల పడుతున్న ఇబ్బందులను చూస్తే హృదయ విధారకంగా మారుతుంది. ఈ వర్షాల దాటికి కల్లాలలోకి పైనుంచి నీరు కారగా వాటిని మిర్చి కావచ్చు, జొన్న పంట గాని కాపాడుకునే ప్రయత్నాలలో నీటిని ప్రోక్లైనర్ తో నీటిని తోడే పరిస్థితిలో రౌతులు ఉన్నందుకు చాలా సిగ్గు చేటు. శివ అనే కుర్రాడు గత మూడు రోజుల నుంచి అన్నం కూడా తినని పరిస్థితి అతను ఐదు ఎకరాల కౌలు తీసుకొని ఎంత వస్తుందో తెలియక చేసిన అప్పులు ఎలా కట్టాలో తెలియని పరిస్థితుల్లో ఉన్నాడు. ఈ ప్రభుత్వం పేపరు ప్రకటనలు బాగా ఆర్భాటాలు ఇచ్చే ఈ వైసీపీ ప్రభుత్వం అకాల వర్షాల వలన దెబ్బతిన్న పంటలను కానీ కల్లాల వద్దకు గాని ఏ ఒక్క రాజకీయ నాయకుడు గాని ప్రభుత్వ అధికారి గాని ఇప్పటి వరకు వచ్చిన పాపాన పోలేదు. ఈ ప్రభుత్వం రైతులు మేలు కోరే ప్రభుత్వాన్ని చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు అవుతున్నాయి కానీ ప్రతి సంవత్సరం ఏ ఒక్క రైతు పంటని పూర్తిగా అనుభవించిన రోజు లేదు ప్రతి సంవత్సరం ఏదో విధంగా నష్టం జరుగుతూనే ఉంది కానీ ప్రభుత్వం మాత్రం వారిని ఆదుకున్న దాఖలాలు ఏమీ లేవు. ప్రజలు నీకు ఓట్లు వేసినందుకు అనుభవిస్తున్న బాధలు చాలు వారికి న్యాయం చేయండి నిజమైన నష్టపోయిన రైతుని గుర్తించి ప్రతి ఒక్కరికి సహాయం చేయండి మీ పార్టీలో ఉన్న వ్యక్తులకు కాకుండా అందరినీ సమానం దృష్టిలో చూడండి. ఈ ప్రభుత్వాన్ని ఒకటే అడుగుతున్నాం. మీరు ఎక్కడో ఒక చోట కూర్చొని బటన్ నొక్కుతూ ఈ రాష్ట్రం డెవలప్మెంట్ అవుతుందని పేపర్ యాడ్స్ కే పరిమితం అవుతున్నారు.జీవో నెంబర్ ఒకటిని గట్టిగా అమలు చేయాలని ప్రభుత్వ అధికారులకు చెప్తున్నారు. ఈ గురజాల నియోజకవర్గంలో సెల్ఫీ చాలెంజు చేసుకుంటున్న ప్రస్తుత ఎమ్మెల్యే గత ఎమ్మెల్యేలు మీరు ఏమి ఉద్ధరించారు నాయనలారా మీరు ఇష్టానుసారంగా 100 అడుగులు లోతుగా క్వారీలు తవ్వుకుంటూ సెల్ఫీలు తీసుకోండి గతంలో అతను 100 అడుగులు తోవ్వేడని ప్రస్తుత ఎమ్మెల్యే 200 అడుగులు తవ్వారు అని పోటీ పడండి. జనసేన పార్టీ నుంచి మేము డిమాండ్ చేస్తున్నాము ఇప్పటివరకు ఈ నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి జరిగిందో చర్చలకు మేము సిద్ధం మీరు రండి వారానికి ఒకసారి వచ్చి ఆర్ అండ్ ని బంగ్లాలో కూర్చొని కమిషన్స్ వసూలు చేసుకోవడం తప్ప మీరు ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదు. జగన్ రెడ్డికి ఒకటే చెబుతున్నాం తక్షణమే మీ ఎమ్మెల్యేలను బయటికి వచ్చి ఇలా అకాల వర్షాల వలన నష్టపోయిన రైతులను దగ్గరకు వచ్చి పాడైపోయిన పంటలను చూసి వారికి తగు న్యాయం చేయవలసిందిగా కోరుచున్నాము లేని పక్షంలో తాడేపల్లిలో నీ ఇంటికి వచ్చి ఇంటి ముందు ధర్నా చేస్తామని హెచ్చరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షులు కమిటీ సభ్యులు, జనసైనికులు మరియు జనసేన వీర మహిళలు పాల్గొన్నారు.

# రైతులను తక్షణమే యుద్ధ ప్రాతిపదిక పైన ఆదుకోవాలి: జయరాం రెడ్డి



**అనంతపురం ( జనస్వరం )** : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రజిని అనంతపురం పర్యటన ద్వారా అనంతపురం జిల్లాలో వైద్య సదుపాయాలు మెరుగుపడతాయని ఆశించాం, మెరుగుపడ్డాయా? మంత్రి పర్యటన ద్వారా జిల్లాకు లబ్ధి చేకూరిందా? శూన్యం. ఎప్పటిలాగే రజనీ హడావుడి, అధికారుల హడావుడి, వైసీపీ నాయకుల హడావుడి తప్ప జిల్లా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదు. కేవలం ప్రభుత్వాసుపత్రికి సున్నం వేశారు? అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి మీరు ఎమ్మెల్యేగా గెలిచి దాదాపు నాలుగు సంవత్సరాల కాలమైంది. అనంతపురం నియోజకవర్గంలో తాగునీటి సమస్య గాని, పారిశుద్ధ సమస్య గాని, ఇటువంటి అనేకమైన సమస్యలతో పట్టణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మీరు ఏమన్నా పరిష్కరించగలిగారా? క్లాక్ టవర్ ఫ్లైఓవర్కు నేషనల్ హైవే వారు ఇచ్చిన అలైన్మెంట్ను ఎందుకు మార్చారో చెప్పగలరా? డిప్యూటీ మేయర్ ప్రవంతి మీ ఇంటి ముందర గుంతలకు మన్ను వేసి మీ వీధిలో రోడ్లను మెరుగుపరచు? మీ సందులో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచు? తర్వాత నీవు నీ కాపు కులాన్ని ఉద్ధరిద్దువు గాని? జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గురించి, జనసేన పార్టీ గురించి మాట్లాడే అర్హత, యోగ్యత నీకు లేదు అని తెలుసుకో? పర్యాటక శాఖ మంత్రి రోజా పిస్తా హౌస్ ఓపెన్ చేసి పీకల్దాకా బిరియాని తిని ఎప్పట్లాగే నోరు హద్దు అదుపు లేకుండా అధికార మదమెక్కి జనసేన పార్టీ గురించి మాట్లాడితే మేము చూస్తూ ఊరుకోం అని హెచ్చరిస్తున్నాం. అనంతపురం జిల్లాలో అకాల వర్షాలతో రైతుల పంట పొలాలు దెబ్బతిన్నాయి, కోత కోసిన కల్లాల్లో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసిపోయి రైతులు నానావస్థలు పడుతున్నారు, గాలివాన వడగండ్ల వాళ్లతో ఉద్యాన పంటలు. మామిడి, అరటి లాంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి కనీసం ఇద్దరు మంత్రులు జిల్లాకు విచ్చేసి రైతులు గురించి మాట్లాడిన పాపాన పోలేదంటే వైసీపీ ప్రభుత్వం రైతుల ద్రోహి ప్రభుత్వంగా మీ భావించవలసి వచ్చింది. రైతులను తక్షణమే యుద్ధ ప్రాతిపదిక పైన ఆదుకోవాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి అన్నారు.

# ఇసుకను అమ్ముకునే అంత శ్రద్ధ శిలావస్థకు చేరుకున్న బ్రిడ్జిపై ఉండదా: గాదె

పెదకూరపాడు ( జనస్వరం ) : నాగవరం గ్రామం మీదుగా వెళ్లే రోడ్డ పరిస్థితి మరీ ఎంత ధీనస్థితిలో ఉన్నాయో ఒక్కసారి చూడండి అని జనసేనపార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు పెదకూరపాడు ఎమ్మెల్యేని ప్రశ్నించడం జరిగింది. కృష్ణానది ఇసుకను అమ్ముకున్న శ్రద్ధ నాగవరం నుండి దొడ్లేరు వెళ్లే రోడ్ లోని శిథిలావస్థకు చేరుకున్న బ్రిడ్జిని పునః నిర్మించడం మీద చూపండి. మీ అక్రమ ఇసుక లారీలు పడిపోయే స్థితిలో ఉన్న ఈ బ్రిడ్జిపై నుండే తరలిస్తున్నారు. కావున దయచేసి కొంచెం శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జిలపై కొంచెం శ్రద్ధ చూపించాలని కోరుతున్నానని అన్నారు.



# నారీస్వరం

"అన్నం పరబ్రహ్మ స్వరూపం" అంటారు. వ్యవసాయం చేస్తూ ఎంతో కృషి, శ్రమ దానం చేస్తే తప్ప మన నోటికి ఆహారం అందదు, పంటలను పండించే రైతు ఎంతో కష్టపడితే, కంటి రెప్ప వాల్చకుండా కాపాడుకుంటే, లాభం నష్టం ఆలోచించకుండా పెట్టుబడి పెట్టుకొని పూర్తి సమయాన్ని కేటాయిస్తే తప్ప పంట చేతికి రాదు. ఒక్కోరకం ఆహార ధాన్యాలను వివిధ రకాలలో పండించినా కష్టం రైతుదే. స్వంత భూములలో సేద్యం చేసే వాళ్ళు కొందరు, భూములను కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసేది కొందరు. మానవ మనుగడకు ఆధారం వ్యవసాయ రంగం. అత్యంత ముఖ్యమైన వ్యవసాయ రంగం అభివృద్ధిని బట్టే ఆర్థిక వ్యవస్థ ముడిపడి ఉంటుంది. సారవంతమైన భూములు, సాగుబడిలో అపార అనుభవం ఉండి, ఎన్ని రకాల ఇబ్బందులు పడుతున్నా వ్యవసాయాన్ని నమ్ముకొని అనుక్షణం శ్రమించే రైతులు ఉండబట్టే ఆహారం అందుకోగలుగుతున్నాం. అన్న దాతలు ఈ ఇబ్బందులు నాకెందుకు అని ఎదుర్కోలేక, భారం భరించలేక, శక్తి చాలదని ఏ దాది పాటు అలిగితే మన గతి అధోగతే. అన్నదాతలు అలుపెరుగని శ్రమజీవులుగా నిరంతరం యుద్ధం చేస్తూ మనకు ఆహారాన్ని అందిస్తుంటే అధికారంలో ఉన్న ప్రభుత్వాలు మాత్రం రైతులను చిన్న చూపు చూస్తున్నాయి, నిర్లక్ష్యం వహిస్తున్నాయి. ప్రభుత్వ విధానాలు రైతాంగానికి ఉపయోగపడట్లేదు, సంక్షోభం వైపు దారి తీస్తున్న వ్యవసాయ రంగాన్ని ఆర్థికంగా ఆదుకుంటే స్వంతంగా పోషించుకునే అవకాశాలను కోల్పోకుండా ఆలోచన చేసి, సరైన వ్యూహాలను పాలకులు చేపట్టటం లేదు. అమలు చేయుటకు ప్రయత్నించటం లేదు, విత్తనాల కొనుగోలు మొదలు, పంటలను మార్కెట్ చేర్చే వరకూ ప్రతి అడుగులో రైతులకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వ పాలకులకు ఉంది కానీ అటువంటి చర్యలు ఏవీ ఉండవు.

కష్టం చేసేది రైతు, లాభ నష్టాల బాధ్యత కూడా రైతుకే. ఇన్ని దాటుకుని ముందుకు వెళుతుంటే ప్రకృతి కన్నెర్ర చేస్తే తట్టుకోవాలి. ప్రకృతి విపత్తుల ద్వారా జరిగే విధ్వంసం చూస్తూ ప్రేక్షక పాత్ర వహించాలి. వ్యవసాయ రంగానికి అతి పెద్ద వరం ప్రకృతే, శాపం కూడా ప్రకృతి వల్లే. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రణాళికా బద్ధంగా ఎదుర్కొని నష్టాలను తగ్గించే దారులను వెతికి శాశ్వతమైన పథకాలను రూపొందించడంలో ప్రభుత్వాలు వెనుకబడి ఉన్నాయి.

లక్షల కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం కోసం బడ్జెట్ లో కేటాయింపులు జరిగినా, అన్నపూర్ణగా ప్రసిద్ధి చెందిన మన రాష్ట్రంలోనే రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయి. మన రాష్ట్రంలో సగటున రోజుకు 30 మంది రైతులు ఆత్మహత్యలతో ప్రాణాలు తీసుకుంటున్నారు. వారిలో అధిక శాతం మంది కౌలు రైతులే. 2019లో వైసీపీ ప్రభుత్వం, LEC చట్టాన్ని రద్దు చేసి కొత్తగా 'పంట సాగుదారు హక్కు చట్టం' (Crop Cultivator Rights Card) అనే కొత్త చట్టాన్ని తెచ్చారు. ఈ చట్టం ప్రకారం భూమి స్వంతదారుడికి, కౌలుదారుడికి మధ్య 11 నెలల ఒప్పందం ఉండాలి. అప్పుడే ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వర్తిస్తాయని, భూమి స్వంత దారుడు రెవెన్యూ అధికారుల సమక్షంలో సంతకం చేస్తేనే CCRC గుర్తింపు కార్డు ఇస్తామని షరతు పెట్టటం "కొండ నాలికకు మందు వేస్తే ఉన్న నాలుక పోయింది" అన్నట్లు అయ్యింది. మన రాష్ట్రంలో సగటున రోజుకు 30 మంది రైతులు ఆత్మహత్యలతో ప్రాణాలు తీసుకుంటుంటే. వారిలో అధిక శాతం మంది కౌలు రైతులే. తమకు స్వంతం కాని భూముల్లో వ్యవసాయం చేస్తూ, ఆర్థిక పరమైన, వ్యవస్థాపరమైన ఇబ్బందులను సహిస్తూ, నష్టం వచ్చినా భరిస్తూ, బ్రతుకు బండిని లాగలేక, ఆర్థిక భారం మోయలేక అప్పుల పాలై బాధను దిగమింగలేక జీవితాన్ని అర్ధాంతరంగా అంతం చేసుకుంటున్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలు సేకరించి సాగు నష్టం, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడి మరణించిన 3000 మంది కౌలు రైతుల కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 1 లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించాలన్న సదుద్దేశంతో "జనసేన రైతు భరోసా యాత్ర" కార్యక్రమం చేపట్టారు.

- టీం నారీస్వరం

## కొడవలి కొండపోడు రైతులకు ఆన్యాయం జరిగితే సహించేది లేదు



**పిఠాపురం ( జనస్వరం )** : గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామంలో స్థానికులు 40 సంవత్సరాల నుండి 370 ఎకరాల్లో కొండపోడు వ్యవసాయం చేసుకుంటూన్న దనకొండను వ్యవసాయానికి అనుకూలంగా మలుచుకుని జీడిపంటను పండించుకుంటూ జీవనాధారం పొందుతున్న వారికి అన్యాయం చేయొద్దని, వెంటనే మైనింగ్ అపి వారికి న్యాయం చెయ్యలని, పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి డిమాండ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే గొల్లప్రోలు మండలం కొడవలి గ్రామానికి చెందిన కొండపోడు భూములకు సంబంధించి సుమారుగా 370 ఎకరాలలో 300 కుటుంబాలు గత 40 సంవత్సరాలుగా జీడి మామిడి తోటలు వేసి పండించుకుంటూ వాటి మీద జీవనాధారం పొందుతున్నారు. ఆ జీడి మామిడి తోటలు వేసుకోవడానికి కూడా ఎస్సీ కార్పొరేషన్ మరియు బీసీ కార్పొరేషన్ ద్వారా నిధులు తెచ్చుకుని ఆ జీడి మామిడి తోటలు వేసి దాని మీదే జీవనం గడుపుతున్నారు. ఇప్పుడు అక్రమార్కులు మైనింగ్ చేయాలని ఉద్దేశంతో ఈ రైతులందరినీ బెదిరించి బయటకు పంపించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. రైతులందరూ కలిసి కోర్టును కూడా ఆశ్రయించడం జరిగింది. ఈ క్రమంలో స్థానికులు మాకినీడి శేషుకుమారి గారిని కలిసి వారికి మద్దతు ఇవ్వాలని కోరారు. వారికి అండగా ఉండేందుకు ఈరోజు కొడవలి గ్రామంలో దనకొండను ఆమె పరిశీలించి స్థానిక ప్రజలు, రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా దనకొండపై పోడు వ్యవసాయం చేస్తూ ఫల సాయం పొందుతూ బతుకు జీవనం సాగిస్తున్న స్థానిక 300 కుటుంబాలను ఈ వైసీపీ ప్రభుత్వం ఆ కొండను అక్రమ మైనింగ్ కి కేటాయించి వాళ్ళ పొట్ట కొట్టే చర్య చాలా దౌర్భాగ్యమైనదని అన్నారు. డబ్బు సంపాదించుకోవడానికి చాలా అనేక మార్గాలు ఉన్నాయని, కానీ ప్రజలు పొట్ట కొట్టి వాళ్ల భవిష్యత్తును నాశనం చేయవద్దని డిమాండ్ చేశారు. పర్యవరణ సమతుల్యత దెబ్బతింటుందని, కోర్ట్ లో వున్న కేస్ వుండగా, మళ్లీ మళ్లీ ఇలాంటి దుశ్చర్యకు పూనుకుంటే ఇక్కడ ధర్నా చేయడానికి అయినా వెనకాడబోనని స్థానికులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు మండల ప్రెసిడెంట్ అమరధి వల్లి రామకృష్ణ, నక్క నారాయణ మూర్తి, నక్కా శ్రీనివాస్(బద్రి), నేమల నాగేశ్వరావు, పలికి ప్రసాద్, గంపల రాంబాబు, గంపల వీరబాబు, నరాల సుబ్రహ్మణ్యం, నరాల సుబ్బలక్ష్మి, అంబుజలపు గంగ, గప్పల జయ, నక్కా కృష్ణ, గోకరకొండ బుజ్జి, రైతులు, గ్రామస్థులు, జనసైనికులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెల్లోనే మగ్గుతున్న పేదలు, పట్టించుకోని ప్రభుత్వాలు



**సర్వేపల్లి ( జనస్వరం )** : ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం గ్రామం సాయిబాబా సంగం నందు జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ నిరంకుశ పాలన, అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వివరిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలను బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలియజేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ ముత్తుకూరు మండలం బ్రహ్మదేవం గ్రామంకి కూసింత వేటు దూరంలో ఉన్న సాయిబాబా కాలనీ నందు 32 గిరిజన కుటుంబాలు కాలవ అంచున గుడిసెలో నివాసం ఉంటున్నారు. వాళ్లకి కనీసం తాగడానికి నీళ్లు కూడా లేక అల్లాడిపోతున్నారు. అదేవిధంగా వాళ్లకి ఇల్లు కట్టిస్తామని చెప్పి బేస్ మెంట్ మాత్రమే కట్టారు. ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ఇల్లు నిర్మించి ఇచ్చినటువంటి దాఖలాలు లేవు. వర్షాలు వస్తే ఆ గుడిసెల్లోనే మగ్గిపోతున్నారు. వాళ్లకి రేషన్ బియ్యం లో ప్లాస్టిక్ బియ్యం కల్తీ అయి వస్తున్నాయని చెప్పి వాళ్లు మా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా వాళ్ళకి తాగునీరు లేకుండా ఇబ్బంది పడుతున్నారు కాబట్టి వాళ్లకి ప్రతి ఇంటికి కూడా ఒక మినరల్ వాటర్ క్యాన్ ఉచితంగా ఇస్తామని చెప్పి హామీ ఇచ్చాం. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతుంటే ప్రజా సమస్యలను గాలికి వదిలేసి గ్రామాలలో ఎక్కడా కూడా అభివృద్ధి చేసిన దాఖలు లేవు అదేవిధంగా ఈ సర్వేపల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేశారని చెప్పి ఈ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చెప్పుకుంటున్నారు/ కానీ ఇక్కడ గ్రామాల్లో చూస్తే ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయి వాళ్ల సమస్యలు వినే పరిస్థితి కానీ, ఆ సమస్యలను తీర్చే ఆలోచన గాని లేనివిధంగా వీళ్ళ యొక్క ప్రవర్తన కొనసాగుతా ఉంది. త్వరలోనే వీళ్ళకి ముగింపు పలికే విధంగా ప్రజల్లో కూడా చైతన్యం తీసుకువస్తాం అదేవిధంగా ప్రజా సమస్యలపై మేము ఎప్పుడూ పోరాటం చేస్తాం వాళ్ల సమస్యలను పరిష్కరించే దానికి అడుగులు ముందుకు వేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీహరి, రహమాన్, జయంత్, తరుణ్, శశి, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## అనకవోలు పంచాయితీలో మన ఇల్లు – మన జనసేన కార్యక్రమం నిర్వహించిన రోసనూరు సోమశేఖర్



**సూళ్లూరుపేట ( జనస్వరం )** : పెళ్లకూరు మండలం అనకవోలు, పెరుమాళ్ళపల్లి గ్రామాల్లో మరియు సంబంధిత ఆదివాసీ కాలనీల్లో ఉన్న సుమారు 340 పైగా కుటుంబాలను సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన యువనేత రోసనూరు సోమశేఖర్ గారి నాయకత్వంలో సందీప్ కుమార్ ఆధ్వర్యంలో మన ఇల్లు – మన జనసేన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రతి కుటుంబాన్ని కలుస్తూ, స్థానిక సమస్యలు ప్రజలను నేరుగా అడగగా మాకు కరెంట్ లేదు, ముఖ్యంగా కొంతమంది దళారులు భూ భకాసురులుగా మారి చెరువు భూమిని ఆక్రమిస్తునారని, ఈ సమస్యలను పరిష్కరించండి వెంటనే అని మమ్మల్ని అడిగారు. ఖచ్చితంగా అధికారులతో మాట్లాడుతామని పరిష్కార దిశగా చర్చిస్తామని తెలిజేయయడం జరిగింది .అలానే పాలనలో మార్పు తీసుకురావాలి అన్న కోణంలో జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తుపై ఓట్లు వేసి 2024 లో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రిని చేయవలసిందిగా ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్, పవన్, సాయి, నందు, మహేష్, పవన్ కుమార్, పండు, దిలీప్ మరియు స్థానిక జనసైనికులు పాల్గొన్నారు.

## కార్మికుల ఆధ్వర్యంలో జనసేన మేడే వేడుకలు



**హైదరబాద్ ( జనస్వరం )** : కూకట్పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ జనసేన పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర గారి ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా కార్మికులకు అల్పాహారం మరియు టిఫిన్ బాక్స్ ల పంపిణీ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శంకర్ గౌడ్, కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ నాగేంద్ర, తెలంగాణ వీర మహిళ కావ్య, ముంతాజ్ మరియు జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, తుమ్మల మోహన్, మహేష్, నాగరాజు, ఠాగూర్, సుదర్శన్, రాము, సాంబయ్య, వీరు, సునీల్, నరేష్, నాగూర్ మరియు జనసైనికులు వీర మహిళలు పాల్గొనడం జరిగింది.

## కాపులకు ఇస్తానన్న హామీలని నెరవేర్చాలని డిమాండ్



**హైదరాబాద్ ( జనస్వరం )** : కూకట్పల్లి నియోజకవర్గంలో బాల్ నగర్ కాపు సేవా సమితి అధ్యక్షులు తోట శివాజీని, జనసేన పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల మోహన్ కుమార్ గారి మిత్రబృందంతో, జనసేన పార్టీ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. శంకర్ గౌడ్ మాట్లాడుతూ అన్ని కులాలకు భూమి కేటాయించారు. కానీ, కాపులకి ఐదు ఎకరాల భూమి ఇస్తామని గత ఎలక్షన్స్ ముందు నుంచి మభ్యపెడుతూ వస్తున్నారు. ఈ ఆరు నెలల్లో ఇవ్వని పక్షంలో ఎలక్షన్స్ లో జనసేన పార్టీ క్యాండిడేటెడ్ గెలిచిన తర్వాత 10 ఎకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ నాగరాజు, వెంకటేశ్వరరావు, నాగేంద్ర, కోలాశంకర, వేముల మహేష్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## టీం సైనిక & జనసేన UAE టీం సంయుక్త కేలండర్ ఆవిష్కరణ



**నెల్లూరు ( జనస్వరం )** : జనసేన పార్టీ .. టీం సైనిక & జనసేన UAE టీం సంయుక్త ఆధ్వర్యంలో జనసేన పార్టీ సిందాంతాలు వ్యూహలు, సేవలు, పోరాటాలు లక్ష్యాలు గల కేలండర్ లు ఆవిష్కరణను జనసేన పార్టీ పెన్నా కృష్ణా రీజనల్ కోర్దినేటర్ కోలా విజయలక్ష్మి చేతులు మీదుగా ఆవిష్కరించారు. అనంతరం కోలా విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 20వేల క్యాలెండర్లను పంపిణీ చేస్తున్నామన్నారు. NRI లుగా ఉంటూ ఇరు తెలుగు రాష్ట్రాల జన సైనికులను, వీర మహిళలను కలుపుకొని పార్టీకి తమ సేవలు అందిస్తున్న టీం సైనిక ఫౌండర్ అమీర్ ఖాన్ గారికి జనసేనపార్టీ యుఏఈ లీడర్ అప్పారావు గారికి అమె ధన్యవాదాలు తెలిపారు.

# బూతులు మాట్లాడే ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి పై కేసు నమోదు చేయాలి



**చిత్తూరు ( జనస్వరం )** : వెదురుకుప్పం మండలం గంటా వారి పల్లి లో అక్రమ బైండ్ ఓవర్ కేసు బాధితుడు ప్రభాకర్ రెడ్డిని జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న పరామర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ గడప గడప కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి నారాయణస్వామికి తన కష్టాలు చెప్పుకుంటే, వాటిని పరిష్కరించ కుండా , అతనిపై అక్రమ బైండ్ ఓవర్ కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గడపగడప కార్యక్రమం ప్రజల ఆర్తనాదాలు వినడానికా? లేక మీ జులుం ప్రదర్శించడానికా? అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఒక నిరుపేద సామాన్య పౌరుడు ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధికి సమస్యలు చెప్పుకోలేనంత దారుణ పరిస్థితి నియోజకవర్గంలో నెలకొందని దుయ్యబట్టారు. ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి గడపగడప కార్యక్రమంలో మాట్లాడిన బూతుల కంటే, ప్రభాకర్ రెడ్డి ఏమి మాట్లాడలేదని ఈ సందర్భంగా తెలిపారు. ఉపముఖ్యమంత్రి పెనుమూరులో మాట్లాడుతూ నా కుటుంబంలో ఉన్న అవినీతిపరులను కూడా నేను వెలివేశానని చెప్పావు గాని వారి మీద ఇంత వరకు కేసు పెట్టలేదు. అవినీతిపరులైన వారి మీద ఎందుకు కేసు పెట్టలేదు? వారి మీద కేసు పెట్టే ధైర్యం లేదా? వారి మీద కేసు పెట్టక పోతే వారి అవినీతిలో మీకు భాగం ఉందని తెలిపారు. నీతి నిజాయితీ అని మాట్లాడే నువ్వు వారి మీద కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. బూతులు మాట్లాడే ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి పై నమోదు చేయాలని వెదురు కుప్పం ఎస్సై కి జనసేన పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నానని తెలిపారు. ప్రభాకర్ రెడ్డి పై పెట్టిన అక్రమ కేసును ఉపసంహరించుకోవాలని తెలియజేశారు. నియోజకవర్గంలో బాధితుల గొంతును వినిపించ నివ్వండని, వారి బాధలు, కష్టాలను ఎన్నికైన ప్రజాప్రతినిధులకు చెప్పుకోనివ్వండని, అలా కుదరకపోతే బెదిరించడమే మీ పని అయితే ఆ పదవుల నుండి మీరు తప్పుకోండి, నియోజకవర్గంలో సమస్యలు ఏమైనా ఉంటే పక్కన నగిరి లో ఉన్న మంత్రి రోజాకి,పుంగునూరు లో ఉన్న మంత్రి పెద్దిరెడ్డికి విన్నవించుకుంటామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు లాలాపేట పురుషోత్తం, సీనియర్ నాయకులు యతీశ్వర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# సిల్క్ సిటీ ఫోటో, వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ సొసైటీ వారి సమస్యలపై చిలకం మధుసూధన్ రెడ్డికి వినతిపత్రం



**ధర్మవరం ( జనస్వరం )** : సిల్క్ సిటీ ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎస్ రామమోహన్, గౌరవ అధ్యక్షులు ఆర్. వరాలయ్య,జి.నాగరాజు,వైస్ ప్రెసిడెంట్ కే. శ్రీనివాసులు గార్ల ఆధ్వర్యంలో ధర్మవరంలోని ఫోటో వీడియో గ్రాఫర్స్ కు సంబంధించి వారికి ఉన్నటువంటి సమస్యల గురించి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన రెడ్డి కి వినతిపత్రం అందజేయడం జరిగింది. వారి ప్రధాన సమస్యలు ఫోటోగ్రాఫర్స్ కాలనీ, మరియు ఫోటోగ్రఫీ భవన్ ఏర్పాటు చేయాలని ఈ విషయంపై గతంలో ఎంతోమంది ప్రజాప్రతినిధులకు మేము ఎంత విన్నవించుకున్న వారు మమ్మల్ని పట్టించుకున్న పాపాన పోలేదని వాపోయారు మా సమస్యలు తప్పకుండా మీరు తీర్చాలని కోరడం జరిగింది. ఈ సమస్యలు అన్ని చిలకం మధుసూదన రెడ్డి విన్న తర్వాత తప్పకుండా నేను ఎమ్మెల్యే అయ్యాక మీకు ఫోటోగ్రాఫర్స్ కాలనీ, మరియు ఫోటోగ్రఫీ భవన్ ఏర్పాటు చేస్తానని వారికి మాట ఇవ్వడం జరిగింది. దీంతో ఫోటో వీడియో గ్రాఫర్స్ సొసైటీ వారు ఆనందపడి వారి సంపూర్ణ మద్దతు జనసేన పార్టీకి తెలియజేశారు.

# ప్రజా సమస్యలపై జనసేన పోరుబాట రెడ్డి అప్పలనాయుడు పాదయాత్ర..

ఏలూరు ( జనస్వరం ) : ప్రజా సమస్యలపై జనసేన పోరుబాట లో భాగంగా ఈరోజు ఏలూరు నియోజకవర్గంలోని 43వ డివిజన్లో పాదయాత్రను నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఈరోజు 43 వ డివిజన్ శేఖర్ వీధి ఏరియా లో ఈ పాదయాత్ర ను నిర్వహిస్తున్నామని ఈ డివిజన్లో చాలా తీవ్రమైన సమస్యలు ఉన్నాయి.. ఒక మామ్మ గారికి మా పెన్షన్ పీకేసారని మా వద్దకు ఆవేదనా వ్యక్తం చేశారు.. ఏ ఇంటి దగ్గరికి వెళ్లిన దుర్మార్గంగా ఇంటి పనులు వసూలు చేస్తున్నారని ఇవి మోయలేని భారంగా ఉన్నాయని అంటున్నారు.. ఈరోజున ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఉపాధిని కోల్పోయామని కరెంట్ బిల్ చూస్తే తీవ్ర స్థాయిలో ఉన్నాయని అన్నారు.. ఇంటి పన్నుల సమస్య అనేది చాలా తీవ్రంగా ఉంది.. ఇది కాకుండా అనేక రకాలుగా పన్నులు వసూలు చేస్తున్నారు.. అన్ని రకాల పన్నుల భారాలతో ప్రజల్ని పీడిస్తున్నారు.. ఇది చాలదన్నట్లుగా జగనన్న నువ్వే మా భవిష్యత్తు అనే స్టిక్కర్ మా ఇంటి ముందు బలవంతంగా అతికిస్తున్నారు స్టిక్కర్లను ఎవరైనా పీకితే సంక్షేమ పథకాలు తొలగిస్తామని బెదిరిస్తున్నారు.. అన్ని రకాలుగా ఈ వైసీపీ ప్రభుత్వం ప్రజలను వంచనకు గురిచేస్తుంది.. ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు అతి దగ్గరలోనే ఉందని ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఎప్పుడు ఎలక్షన్ వస్తాయా అని ఎప్పుడు ఈ జగన్ బాబుని ఇంటికి పంపిస్తామని ఆలోచనతో ప్రజలు ఉన్నారు.. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం పెంచిన ఆ పన్నులను తక్షణమే రద్దు చేయాలని అదేవిధంగా చెత్త పన్ను ని రద్దు చేయాలని ఏలూరు జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం..సామాన్యులు ఉండే పరిస్థితి లేదని అన్నారు.. నిత్యవసర వస్తువులు ఎంత అవసరమో ఈ రోజున కరెంటు కూడా అంతే అవసరం అని ఈ బలహీనతలను తీసుకొని ఈరోజున ఈ ప్రభుత్వం అందర్నీ వంచిస్తూ పీడిస్తూ మాకు నరకాన్ని చూపిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. అదేవిధంగా 15% పెంచిన ఇంటి పన్నును రద్దు చేయాలి.. నిత్యవసర ధరలు నియంత్రించాలి.. కరెంటు స్లాబు సిస్టాలను మార్చాలి.. ఇప్పటికైనా ఈ దుర్మార్గపు ఆలోచనలను మానుకోవాలని జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మూడు దఫాలుగా లోకల్ ఎమ్మెల్యే ఆళ్ల నాని నీ మేము మూడుసార్లు గెలిపించాము.. మాకు పన్నులు పీకేసిన ఎవరు పలకరించే నాధుడు లేరని గెలిచిన ఎమ్మెల్యే ఆ ఆలోచన చేయడం లేదని మూడుసార్లు మూడుసార్లు మేము గెలిపించుకున్న ఈ ఆళ్ళనాన్ని ఏలూరుకి అవసరం లేదని అభివృద్ధి గాని సంక్షేమంగానే అందరికీ అందుబాటులో లేనటువంటి ఈ ఎమ్మెల్యే మాకు అవసరం లేదని ప్రజల నుండి బలంగా వినిపిస్తున్నాయి..మరి భవిష్యత్తులో పవన్ అన్న రావాలి జగన్ పోవాలి



అనే నినాదంతో ఈరోజున ప్రజలు ఉన్నారని ఎదురుచూస్తున్నారని తెలియజేస్తున్నామన్నారు.. ఇప్పటికైనా ఈ విధానాలను మార్చుకోవాలని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కాపూరి వాణిశ్రీ, ఫ్యాన్స్ ప్రెసిడెంట్ దోసపర్తి రాజు, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, కార్యదర్శి కందుకూరి ఈశ్వరరావు, ఎట్రించి ధర్మేంద్ర, బొత్స మధు, నాయకులు వీరంకి పండు, రెడ్డి గౌరీ శంకర్, నిమ్మల శ్రీనివాసరావు, బోండా రాము నాయుడు, అగ్గాల శ్రీనివాస్, జనపరెడ్డి తేజ ప్రవీణ్, పవన్,1 టౌన్ మహిళ ప్రెసిడెంట్ కోలా సుజాత, 2 టౌన్ మహిళ సెక్రటరీ తుమ్మపాల ఉమాదుర్గ స్థానిక డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మే డే సందర్భంగా కార్మికులకు సన్మానం చేసిన గుడివాడ పట్టణ జనసైనికులు



**గుడివాడ ( జనస్వరం )** : గుడివాడ పట్టణ స్థానిక బస్టాండ్ సెంటర్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ మే డే సందర్భంగా కార్మికులకు సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన గుడివాడ పట్టణ జనసేన నాయకులు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ జనసేన నాయకులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ కార్మికుల కష్టం లేకుండా ఎవరికీ ఏమీ సాధ్యం కాదు. ఏమీ సాదించలేము కూడా... శ్రామికుడి చమటలోనుంచి,కార్మికుడి కండరాలలోనుంచి పుట్టిందే జనసేన పార్టీ అని అలాంటి పార్టీకి మేము కార్యకర్తలుగా పనిచేయడమే మా అదృష్టంగా భావిస్తున్నామని తెలియజేసినారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆలోచన సిద్ధాంతాలు ప్రజలకు తెలియజేసి జనసేన పార్టీని గుడివాడలో బలోపేతం చేసుకుంటూ ముందుకు వెళ్లాం అని తెలియజేశారు అదేవిధంగా కార్మిక సోదరులకు, సంఘాలకు ప్రపంచ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ జనసేన పార్టీ ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ మీరా షరీఫ్ గారు, నూనె అయ్యప్ప, గంట అంజి, దివిలి సురేష్, చరణ్ తేజ్, నాగ సాయి, జి శ్రీనివాసరావు, మరియు జన సైనికులు, ముఠా కార్మికులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# నిన్ను ఎందుకు నమ్మాలి సీఎం జగన్ రెడ్డి : జనసేన నాయకులు

**విజయనగరం ( జనస్వరం )** : జనసేన పార్టీ విజయనగరం జిల్లా నాయకులు ఆధ్వర్యంలో ఈరోజు పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, మే 3న ముఖ్యమంత్రి YS జగన్ రెడ్డి విజయనగరం జిల్లా భోగాపురంలో విమానాశ్రాయ శంకుస్థాపనకు రావడం సిగ్గు చేటని, ఇంతకుముందే శంకుస్థాపన జరిగిన తరువాత మళ్ళీ అదే పనికోసం అదేచోట ఈయన శంకుస్థాపన కోసం రావడం విడ్డూరం కాకపోతే మరేమిటని జిల్లా నాయకులు ఏద్దేవా చేశారు. ఈ ముఖ్యమంత్రి కేవలం శంకుస్థాపనల ముఖ్యమంత్రిగా చరిత్రలో మిగిలిపోతారని, కేవలం బటన్ నొక్కుడు ముఖ్యమంత్రిని రాబోయే ఎన్నికల్లో ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించి బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని అన్నారు. ముఖ్యమంత్రి ఇకనైనా తీరు మార్చుకుని అనవసరమైన ఆర్భాటాలకు పోకుండా, ప్రజల సొమ్మును వృధా చేయకుండా ప్రజలకు ఉపయోగపడే పనులు చెయ్యాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్మాణ కార్యదర్శి బాబు పాలూరి, జిల్లా నాయకులు మద్రాపు సురేష్, ఆదాడ మోహన రావు, అక్కివరపు మోహన్ రావు, గుర్రన్న అయ్యలు , మిడతాన రవి కుమార్,రమేష్ రాజు, నర్సింగ్ రావు, టమ్మిగంటి సురి నాయుడు, అడ్డాల రామచంద్ర రాజు, రేగిడి లక్ష్మణరావు, తుమ్మి అప్పలరాజు దొర, బాలు, తవిటి నాయుడు,రాజేష్ పాల్గొన్నారు



## పూతలపట్టు జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



**పూతలపట్టు ( జనస్వరం )** : పూతలపట్టు నియోజకవర్గం, యాదమరి మండలంలో అంతర్జాతీయ కార్మికులు దినోత్సవం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ సీనియర్ నాయకురాలు శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి గారు పాల్గొన్నారు. రమాదేవి మాట్లాడుతూ కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేం. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్‌లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ "మే" డే పుట్టుకకు పునాది వేసిందని అన్నారు. రోజులో కేవలం 8 గంటలు మాత్రమే పనివేళలు ఉండాలన్నదే ఆ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన డిమాండ్. మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినం. చికాగోలో వున్న కొంతమంది రక్తతర్పణం చేసి కేవలం తమ దేశంలో వుండే కార్మికవర్గానికే కాకుండా ప్రపంచానికంతటికీ కొత్త వెలుగును అందించారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. శ్రమ శక్తిని గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, చమట చుక్కలు చిందించి శ్రామిక లోకం చేసే కష్టం ఆర్థిక పురోగతికి ఇంధనం లాంటిది, వారి కష్టానికి తగిన ప్రతిఫలం దక్కేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి మాటలను ఆదర్శంగా తీసుకుని శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి గారు ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ఖాకీ యూనిఫాం మరియు ORSL డ్రింక్స్ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో రమాదేవి గారు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్నరాజంపేట జనసేన నాయకులు అతికారి దినేష్



**రాజంపేట ( జనస్వరం )** : రాజంపేట వినాయక నగర్ కు చెందిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు పచ్చకర్ల బుజ్జి వృత్తిరీత ఆటో డ్రైవర్ గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన ప్రమాదంలో మరణించడం జరిగింది. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు బాగాలేవు అన్న విషయం తెలుసుకున్న రాజంపేట జనసేన నాయకులు అతికారి దినేష్. ఆయన వారి నివాసానికి వెళ్ళి అతని కుటుంబాని పరామర్శించి 10,000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. జనసేన క్రియశీలక సభ్యుడు పచ్చకర్ల బుజ్జి గారికి కుటుంబానికి ఎప్పుడు ఏం అవసరమొచ్చినా అండగా ఉంటామని అన్ని విధాల ఆదుకుంటామని అతని కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, రెడ్డిరాణి, జనసేన నాయకులు పోలిశెట్టి శ్రీను, శంకరయ్య, బాలసాయి, గుగ్గిళ్ళ నాగార్జున, జయరాం చిన్నారి, రవి, హేమంత్, తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర అభివృద్ధికై.. జనసేనకు ఒక్క ఛాన్స్ ఇవ్వండి



**పిఠాపురం ( జనస్వరం )** : పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీమతి మాకినీడి శేషుకుమారి ప్రతిష్ఠాత్మకంగా మొదలుపెట్టిన రాష్ట్ర అభివృద్ధికై.. జనసేనకు ఒక్క ఛాన్స్ ఇవ్వండి కార్యక్రమంలో భాగంగా 9వ రోజు ఉప్పాడ కొత్తపల్లి మండలం జగ్గరాజుపేటలో జరిగింది. ఈ కార్యక్రమంలో శేషుకుమారి గారు స్థానికులతో, మత్స్యకారులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు వారికి వున్న మంచినీటి, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు, తుపాన్ సమయాల్లో సముద్రం కోతకు గురి కాకుండా రక్షణ గోడ నిర్మించాలని మరియు సమస్యలు పరిష్కరించాలి అని కోరారు. స్థానిక జనసైనికులు మరియు మహిళలు ఉత్సాహంగా పాల్గొని, వారి మద్దతు తెలిపారు. శేషుకుమారి గారు మాట్లాడుతూ జగ్గరాజుపేట గ్రామంలో సమస్యలు కుప్పలుతెప్పలుగా ఉన్నాయని, ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన నాయకులు ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు. జనసేన ప్రభుత్వం రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే వారికి కావలసిన గట్టును కూడా ఏర్పాటు చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూ కొత్తపల్లి మండల ప్రెసిడెంట్ పట్టా శివ, వైస్ ప్రెసిడెంట్ దొడ్డి దుర్గ ప్రసాద్, సురాడ శ్రీను, మెరుగు ఇజ్రాయేల్, విజయ్, ప్రసాద్, స్వామి, గోపి, నరసింహమూర్తి, రాజేష్, బాబ్జీ, కోటి, బాలు, అభి, రాజేష్, ప్రసాద్, జనసైనికులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలి : గుంతకల్ జనసేన నాయకులు



**గుంతకల్ ( జనస్వరం )** : శిథిల వ్యవస్థలో గుత్తి – గుంతకల్ ఆర్ అండ్ బి ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఇబ్బంది పడుతున్న సామాన్య ప్రజలు, ప్రమాద నివారణకు వెంటనే చర్యలు తీసుకోవాలి గుత్తి జనసేన పార్టీ ఆధ్వర్యంలో బ్రిడ్జి దుస్థితిని తెలియజేస్తూ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనంతపురం జనసేన పార్టీ కార్యదర్శి వాసగిరి మణికంఠ గారు మాట్లాడుతూ గుత్తి గుంతకల్ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ దయనీయస్థితి గురించి అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన పట్టించుకోవడంలేదని, ఈ రహదారిలో భారీ వాహనాలు నిత్యం వెళుతూ ఉంటాయి అలాగే ప్రజా ప్రతినిధులు అధికారులు కూడా నిత్యం ప్రయాణిస్తూనే ఉంటారు అయినా కూడా పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ప్రభుత్వం వాహనమిత్ర పేరుతో ఇస్తున్న 10 వేలు ఆటో మరమ్మతులు కూడా చాలడం లేదని, సరైన రహదారులు, బ్రిడ్జిలు నిర్మిస్తే చాలు అని ఆటో డ్రైవర్లు మొర పెట్టుకుంటున్నారు, పెట్రోలు, డీజిల్ పై సెస్ పేరుతో వందల కోట్లు ప్రభుత్వం దండుకోవడం కాదు, ఇలా శిథిలావస్థకు వచ్చిన రోడ్లు బాగు పై కూడా కాస్త దృష్టి సారించాలని ఇప్పటికైనా గాఢనిద్రలో ఉన్న ముఖ్యమంత్రి, గౌరవ శాసనసభ్యులు నిద్రలేచి జనసేన పార్టీ లేవనెత్తిన సమస్యని హుందాగా స్వీకరించి ఈ మరియు బ్రిడ్జ్ కు శాశ్వత మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుత్తి మండల, పట్టణ అధ్యక్షులు చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్ పామిడి మండలాధ్యక్షుడు ఎం. ధనుంజయ సీనియర్ నాయకులు బోయగద్ద బ్రహ్మయ్య, నాగయ్య రాయల్ జిల్లా కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, గుంతకల్ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, గుంతకల్ నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ సురేష్ కుమార్ నాయకులు వెంకటపతి నాయుడు, ఆటో రామచంద్ర, హేమంత్, గద్దల కార్తీక్, మంజునాథ్, అమర్, ఓబులేసు, నూరు మొహమ్మద్, సందీప్, హరి, షేక్షవలి, ఖాజా శిక్షావలి ఖాజా నిస్వార్థ జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పిఠాపురం టౌన్ లో డొక్కా సీతమ్మ చలివేంద్రం ఏర్పాటు




**పిఠాపురం ( జనస్వరం )** : పట్టణంలోని, గవర్నమెంట్ హాస్పిటల్ సెంటర్ లో పిఠాపురం టౌన్ జనసేన పార్టీ ప్రెసిడెంట్ బుర్రా సూర్య ప్రకాష్ రావు మరియు పట్టణ కమిటీ సభ్యులు డొక్కా సీతమ్మ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తితో వేసవి తాపానికి గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చిన వారికీ వాహనదారుల దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రం ఎంతో మందికి దప్పిక తీరుస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు టౌన్ ప్రెసిడెంట్ బుర్రా సూర్య ప్రకాష్ రావు, మైనబత్తుల చిన్న, పసుపులేటి గణేష్, కసిరెడ్డి నాగేశ్వరావు, పబ్బినీడి దుర్గ ప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.

## జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ లోకం మాధవి



**నెల్లిమర్ల ( జనస్వరం )** : నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు లోకం మాధవి గారు జగన్ రెడ్డి గారి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్ శంకుస్థాపన కారణం గా నియోజకవర్గంలోని నాలుగు మండలాలకి చెందిన జనసేన నాయకులు మరియు వీరామహిళలకు ఇబ్బందులకు గురి చేస్తూ అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని తెలియజేసారు. జనసైనికులు జనసేన నాయకులు వీరామహిళలు ఎప్పుడు ప్రజల తరపున పోరాడతారు అని తెలిపారు. ఎయిర్పోర్ట్ భూసేకరణ లో ఎన్ని అవకతవకలు అయ్యాయో, ఎన్ని కోట్లు అధికార పార్టీ నాయకులు మింగేసారో ప్రజలకి తెలుసు అని, పునరావాస కాలనీలలో కనీస సదుపాయాలు లేకుండా, ప్యాకేజీలు కూడా సరిగ్గా అందలేదు అని అక్కడ ఎంతో మంది ప్రజలు తమకి మొరపెట్టుకున్నప్పుడు వారి తరపున పోరాడి వారికి అండగా నిలిచినందుకే ఈ రోజు అరెస్టుల పర్వానికి వైస్సార్సీపీ ప్రభుత్వం తెరలేపింది అని మాధవి గారు తెలిపారు. శంకుస్థాపనకి ప్రజలు స్వచ్ఛందంగా రావాలి కానీ బలవంతంగా ఉపాధి హామీ పథకం చేసే వారిని అక్కడికి తరలించడం దారుణమని మాధవి గారు ధ్వజమెత్తారు. ఈ శంకుస్థాపనకి కొన్ని కోట్ల ప్రజాధనం ఖర్చు పెడుతున్నారని హంగులు ఆర్భాటాలకి మాత్రమే అన్నట్టు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం తయారైందని లోకం మాధవి గారు తెలిపారు.

## పవన్ కళ్యాణ్‌పై వైసీపీ మంత్రులు విమర్శలు చేస్తే సహించేది లేదు



**ధర్మవరం ( జనస్వరం )** : పవన్ కళ్యాణ్‌పై వైసీపీ మంత్రులు విమర్శలు చేస్తే సహించేది లేదంటూ ఖబర్దార్ అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా వారి స్వగృహంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఎవరితోనైనా సమావేశాలు ఏర్పాటు చేసుకుంటారని, అడగడానికి వైసిపి మంత్రులు ఎవరని వారు ప్రశ్నిస్తూ తీవ్రంగా మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు వైసిపి పాలనలో విసుగు చెందారని, ప్రతిదీ ప్రజలు గమనిస్తున్నారని, 2024లో ప్రజలు తప్పక వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెబుతారని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల నుండి రాష్ట్రంలో అరాచక, దుర్మార్గపు పాలన సాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అభద్రత భావన ఉండటం వల్లనే తమ అధినేత పవన్ కళ్యాణ్ పై జగన్ తో పాటు మంత్రులు నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుని తమ అధినేత పవన్ కళ్యాణ్ కలిస్తే వైసిపి మంత్రులకు వచ్చిన నష్టమేమో మాకు అర్థం కాలేదని తెలిపారు. మంత్రులు రోజా, పేర్ని నాని, కొడాలి నాని లు పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నారని ఇకపై మా కార్యకర్తలపై దాడులు చేస్తే ఊరుకుండేది లేదని వారు గట్టిగా హెచ్చరించారు. రాష్ట్ర అభివృద్ధిపై ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే, పోలీసులతో కేసులు పెట్టించినంతమాత్రాన, భయపడేది లేదని వారు తెలిపారు.

## శ్రీకాళహస్తిలో వినుతా కోటా ఆధ్వర్యంలో KNOW MY CONSTITUENCY కార్యక్రమం



శ్రీకాళహస్తి ( జనస్వరం ) : 48 వ రోజు KNOW MY CONSTITUENCY కార్యక్రమం లో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీ లోని వీధుల్లో పర్యటించి గడప గడపకి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ గారిని ఆశీర్వదించి, జనసేన పార్టీ కి ఒక్క అవకాశం కల్పించాలని ప్రజలను కోరడం జరిగింది. ప్రజలకు ఏ సమస్య వచ్చినా నియోజకవర్గంలో, రాష్ట్రంలో జనసేన పార్టీ ముందుండి పోరాడుతున్నామని తెలియజేశారు. ఈ ప్రభుత్వం వచ్చాక ప్రజల జీవన ప్రమాణాలలో ఏ మాత్రం మెరుగు లేదని ప్రజలు తెలియజేశారు. సమస్య ఉంది అని చెప్పడానికి కూడా ఏ కేసులు పెడతారో అని భయపడాల్సిన పరిస్థితులు ఉన్నాయని వాపోయారు. అన్ని రేట్లు పెంచి, సంక్షేమం పేరుతో కొద్ది మందికి మాత్రమే మేలు చేసే కార్యక్రమాలు మాత్రమే ఈ ప్రభుత్వం నిర్వహిస్తుంది, ఏ మాత్రం అభివృద్ధి లేదని ప్రజలు వాపోయారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్, నాయకులు వెంకటరమణ , నితీష్ కుమార్, జనసైనికులు ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని జనసేన నాయకుల డిమాండ్



రాజోలు ( జనస్వరం ) : జనసేనాని పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు రాజోలు నియోజకవర్గంలో రైతుల పాలిట శాపంగా మారిన అకాల వర్షాల వల్ల వరి పంట దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతు మద్దతు ధర 1530 రూపాయలకు కోనుగోలు చెయ్యాలని, మిల్లర్లు వద్దకు తడిసిన ధాన్యన్ని సుమారు 50,70, కి,మి దూరం ట్రాన్స్ పోర్ట్ లో రైతులు తీసుకొని వెళ్ళినా ఆ ధాన్యాన్ని మేం కొనుగోలు చెయ్యం అని వెనక్కు తీసుకుని వెళ్ళిపొండి అంటున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,.సంచులు గానీ, బారకాలుగానీ, ఇవ్వలేని పరిస్థితిలో ఉండి రైతు భరోసా ద్వారా మొత్తం పంటను కొనుగోలు చేస్తాం అని టీవీ ప్రకటనలకు మాత్రమే పరిమితం అయ్యింది ఈ ప్రభుత్వం. ఇంకా కోత దశలో ఉన్న గానీ టార్గెట్ అయిపోయింది అని రైతులను భయాందోనల కలిగించే విధంగా ప్రభుత్వం వ్యహరిస్తుంది అని, ఈ క్రాప్ లో నోట్ అయిన మొత్తం వరి పంటను కోనుగోలు చెయ్యాలని, పంట దెబ్బతిన్న రైతులకు తక్షణమే ఏకరాకు 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని, రైతుల తరఫున ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చే విధంగా రాజోలు గాంధీ బొమ్మల సెంటర్ వద్ద మహనీయుల విగ్రహాలకు పూల మాలలు వేసి అక్కడ నుండి జనసేన నాయకులు ర్యాలీగా వెళ్లి MRO కార్యాలయం వద్ద తహిశిల్దర్ గారికీ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ నాయకులు, మండల, గ్రామ స్థాయి నాయకులు సర్పంచ్ లు, ఎంపీటీసీ లు ,క్రియాశీలక సభ్యులు, క్రియా వాలంటీర్ లు, జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బారిన పడి మరణించిన జనసైనికుడికి ఆర్థిక సహాయం



**బిక్కవోలు ( జనస్వరం )** : బిక్కవోలులో కర్రి హరిబాబు గారి కుమార్తె కర్రి నూక రత్నం చిన్న వయసులోనే క్యాన్సర్ మహమ్మారి బారిన పడి ఇటీవల కాలంలో మరణించడం జరిగింది. ఆ కుటుంబాన్ని పరామర్శించి 10,000 రూ కుటుంబానికి మర్రెడ్డి శ్రీనివాసరావు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు తోట సతీష్ కుమార్,ఉపాధ్యక్షుడు నూతంగి వెంకటరమణ శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ నూతంగి ప్రసాద్, గ్రామ జనసైనికుడు వడ్లమూరి గోవిందరాజు, మండల కమిటీ సభ్యులు చందర్రావు, సతీష్, కర్రి శ్రీను పాల్గొన్నారు.

## గరివిడి మండలం బొండపల్లి గ్రామంలో జనసైనికుల ఆత్మీయ సమావేశం



**విజయనగరం ( జనస్వరం )** : చీపురుపల్లి నియోజకవర్గం గరివిడి మండలం బొండపల్లి గ్రామంలో రెడ్డి ప్రతాప్'మని, గవిడి కృష్ణ, వెంకటేష్ మరియు గ్రామ జనసైనికులు అద్వర్యంలో బైక్ ర్యాలీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వని, రాజాం నియోజకవర్గ నాయకులు ఎన్ని రాజు, ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ తుమ్మి లక్ష్మీ, తుమ్మి అప్పలరాజు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ 2024 లో ప్రతి గ్రామంలో జనసేన జెండా ఎగురవేసి పవన్ కళ్యాణ్ గారిని సీఎం చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని జనసైనికులు మరియు నాయకులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## సత్యవేడు నియోజకవర్గంలో జనం కోసం జనసేన కార్యక్రమం



**సత్యవేడు ( జనస్వరం )** : జనం కోసం జనసేన కార్యక్రమం సత్యవేడు మండల అధ్యక్షులు కూరాకుల రూపేష్ ఆధ్వర్యంలో NR అగ్రహారం పంచాయతీలో 50 కుటుంబాలను సందర్శించి పార్టీ సిద్ధాంతాలను తెలియజేస్తూ వాళ్ల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. 2024లో పవన్ కళ్యాణ్ గారిని ముఖ్యమంత్రి చేయాలని, పవన్ కళ్యాణ్ గారు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే మనలాంటి ఎంతోమంది పేద ప్రజల జీవితాలు బాగుంటాయని ఇంటింటికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు హేమంత్ చెంచయ్య, ప్రధాన కార్యదర్శి డి. వి.ఎస్ విజయ్ కుమార్, జోతిశ్వర్, ప్రసన్న కుమార్, కారదర్శి విశ్వనాధ్ సాయి, లోకేష్, మునిశేఖర్, సంస్థ కార్యదర్శి అనిల్ కుమార్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## సంగమేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా జనసైనికుల మజ్జిగ పంపిణీ




**పుట్టపర్తి ( జనస్వరం )** : కొత్తచెరువు సంగమేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా జనసేన పార్టీ కొత్తచెరువు మండల అధ్యక్షుడు పూల శివప్రసాద్ మరియు జనసేన నాయకుల ఆధ్వర్యంలో రథోత్సవానికి విచ్చేసిన భక్తాదులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఎంతో వైభవపదంగా కొత్తచెరువు సంగమేశ్వర స్వామి రథోత్సవం జరిగింది. పార్వతీ పరమేశ్వరుల రథంపై వస్తుండగా వీక్షించడానికి పరిసర ప్రాంతాల నుండి వేల మంది ప్రజలు విచ్చేశారు. ఈ సందర్భంగా భక్తాదులు అందరికీ దాహార్తి తీర్చుటకై కొత్తచెరువు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పూల శివప్రసాద్ మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేవిధంగా జనసేన పార్టీ మండల మరియు నియోజకవర్గ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

## హై టెన్షన్ వైరు జనవాసాల్లో వేయడం దారుణమని జనసేన నాయకుల ఆవేదన



**ఆచంట ( జనస్వరం )** : ఆచంట నియోజకవర్గం పోడూరు మండలం, రావిగొప్పులో జనవాసల్లో ఇరుకు సందులో హై ఓల్టేజ్ కరెంట్ లైను వేయడం వలన ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. అదే విషయాన్ని స్థానిక ప్రజలు జనసేన దృష్టికి తీసుకువస్తే జనసేన నాయకులు ఉమ్మడి పగో జిల్లా జాయింట్ సెక్రెటరీ రావి హరీష్ బాబు గారు వెంటనే స్పందించి అక్కడ పరిస్థితి చూసి, జనవాసల్లో హై ఓల్టేజ్ విద్యుత్ లైన్ లు వేయడం వల్ల ప్రమాదం పొంచి ఉందని, కాబట్టి స్థానికలు కోరిన విధంగా విద్యుత్ లైన్లు పంట పొలాలు మీదగా వేస్తే ఎవ్వరికి ఏ ఇబంది ఉండదని కాబట్టి ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి, వెంటనే మార్చాలని స్థానికలతో కలిసి డిమాండ్ చేయడం జరిగింది.

## విశాఖ ఉక్కుకై రాస్తారోకోను జయప్రదం చేయండి



రాజంపేట ( జనస్వరం ) : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ రంగంలో ఉంచాలని విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటి ఆధ్వర్యాన జరిగే రాస్తారోకో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉక్కు పరిరక్షణ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలో జరిగిన సమావేశంలో సీపీఐ, సీపీయం జనసేన, కాంగ్రెస్ ,రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు విద్యార్థి యువజన సంఘాలు పరిరక్షణ కమిటి ఏర్పడి రాస్తారోకో పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ మద్దతును ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ రాస్తారోకో కు పార్టీలకతీతంగా రాష్ట్రంలో ని లక్షలాది మందికి ఉఫాది నిచ్చే విశాఖ ఉక్కు పరిశ్రమను భాధ్యతగా ప్రతి ఒక్కరూ రాస్తారోకో లో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సాంబశివ (సీపీఐ), రామ శ్రీనివాస్(జనసేన), రామాంజులు (సీపీయం), పయాజ్(సీఐటీయూ), చెన్నక్రిష్ణ ( కాంగ్రెస్ కిసాన్ సెల్), పుల్లయ్య ( ఏఐటీయూసి), రంగారెడ్డి (రైతుసంఘం) లు పాల్గొన్నారు.

## రాజీవ్‌నగర్ అక్రమాలపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరపాలి : వినుత కోటా

**శ్రీకాళహస్తి ( జనస్వరం )** : పురపాలక సంఘం పరిధిలోని రాజీవ్ నగర్ అక్రమాలపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరపాలని జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా డిమాండు చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. రాజీవ్ నగర్ అక్రమాల్లో కీలకపాత్ర పోషించింది వైసీపీ, నేతలే అని ఆమె ఆరోపించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని వైసీపీ కార్యాలయాన్ని కేంద్రంగా చేసుకుని రాజీవ్ నగర్ కు చెందిన ఇళ్లప పట్టాలు పంపిణీ చేస్తున్నారని ఆమె చెప్పారు. ఈ విషయం అధికారులకు తెలిసినా ఎందుకు చర్యలు తీసుకోలేదని వినుత కోటా ప్రశ్నించారు. చిన్న ఉద్యోగుల ఇళ్లు కాకుండా అధికారులకు ధైర్యం ఉంటే వైసీపీ కార్యాలయం తనిఖీ చేయాలని ఆమె డిమాండు చేశారు. రాజీవ్ నగర్ ఇళ్ల పట్టాల అక్రమ వ్యాపారం విషయంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి ప్రత్యక్షహస్తం ఉందన్నారు. ఎమ్మెల్యేకు ఒక్కొక్క పట్టాకు రూ. నుంచి రూ. 8లక్షల వరకు లబ్ది చేకూరుతోందన్నారు. ఎంతో కాలంగా శ్రీకాళహస్తి వైసీపీ కార్యాలయం కేంద్రంగా. రాజీవ్ నగర్ ఇళ్ల పట్టాలు అక్రమంగా విక్రయం జరుగుతున్న అధికారులు ఇంతకాలం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం బాధాకరమన్నారు. రాజీవ్ నగర్ లో రూ.వందల కోట్లు అవినీతి జరిగిందన్నారు. ఇంత పెద్ద అవినీతిలో అసలు సూత్రధారులను వదలి కేవలం చిరు ఉద్యోగులను బలి పశువులు




చేయడం అన్యాయమన్నారు. రాజీవ్ నగర్ లో విద్యుత్ కనెక్షన్ కు రూ.20వేలు, ఇంటి పన్నుకు రూ.50వేలు వంతున వసూలు చేస్తున్న సంగతి అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమన్నారు. శ్రీకాళహస్తితో పాటు రేణిగుంట, తొట్టంబేడు, ఏర్పేడు మండలాల్లో ప్రభుత్వ ఇళ్ల స్థలాలు అమ్మకానికి పెట్టి వైసీపీ వ్యాపారం చేస్తోందన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నాఈ నాలుగు మండలాల్లో జరిగిన ఇళ్ల స్థలాల అక్రమాలపై సిట్టింగ్ జడ్జిచే విచారణ చేయించాలన్ వినుతకోటా డిమాండు చేశారు. జనసేన అధికారంలోకి వస్తే రాజీవ్ నగర్ తో పాటు శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఇళ్లకేటాయింపులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని వినుత కోటా హామీ ఇచ్చారు.

## అన్నదాత కష్టంపై స్పందన లేని సర్కార్ : కందుల దుర్గేష్

**రాజమండ్రి (జనస్వరం)** : బొండాలు సాగు చేసే రైతులు నానా కష్టాలు పడుతున్నారని జనసేన పార్టీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలో బుధవారం రైతుల కడగండ్లను ఆయన ప్రత్యక్షంగా



పరిశీలించారు. చేతికి అందిన పంట అకాల వర్షాల దెబ్బకు నీటి పాలు కావడం తో రైతులు ఏం చేయాలో తెలియక అయోమయంలో కనిపించారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ అకాల వర్షాల దెబ్బకు పంటలు నష్టపోతున్నా, ప్రభుత్వం కనీసం స్పందించడం లేదన్నారు. మద్దతు ధర రూ.1530 లకు తడిచిన ధాన్యాన్ని కొంటామనే మాట చెప్పడం లేదన్నారు. తడిసిన ధాన్యాన్ని మిల్లర్ల దగ్గరికి తీసుకెళ్తే రూ.200, రూ.300 తక్కువకు కొంటామని బేరాలు ఆడుతున్నారన్నారు. కౌలు రైతులు అప్పులు చేసి సాగు చేస్తే చివరికి వాళ్ళకి రూపాయి కూడా దక్కని పరిస్థితి కనపిస్తోందన్నారు. ఈ పర్యటనలో కందుల దుర్గేష్ తో పాటు నియోజకవర్గ ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు నాగు, మండల అధ్యక్షులు వీరబాబు, ప్రసాద్ రెడ్డి , మహిళా నాయకురాలు పాటంశెట్టి కాశీరాణి, జన సైనికులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## జనసేన రావాలి వైసిపి పోవాలి ఇదే ప్రజల నినాదం : పోతిన మహేష్

**విజయవాడ ( జనస్వరం )** : పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి పోతిన వెంకట మహేష్ గారి ఆధ్వర్యంలో ఇంటింటికి రాబోయే మన జనసేన ప్రభుత్వం 27 వ రోజు కార్యక్రమం 54వ డివిజన్ అధ్యక్షులు కంది రాజా ఆధ్వర్యంలో వించి పేట గాంధీ బొమ్మ సెంటర్ వద్దనుండి ప్రారంభించి 54వడివిజన్ లోని పలు ప్రాంతాల్లో పర్యటించడం జరిగింది. పోతిన. మహేష్ గారు ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచుతూ జనసేన పార్టీ మేనిఫెస్టోలోని అంశాలను వైసిపి పార్టీలోని లోపాలను ప్రతి ఒక్కరికి తెలియజేశారు. పవన్ కళ్యాణ్ గారు సామాన్యుల తరపున పోరాటం చేస్తున్నారని ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగుల నింపాలని దృఢమైన నిశ్చయంతో ముందుకు సాగుతున్నారని రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరగాలన్న అవినీతి లేని పాలన జరగాలన్న అది కేవలం పవన్ కళ్యాణ్ గారితోనే సాధ్యం అన్నారు. రాష్ట్రంలో వైసిపి పని అయిపోయిందని cm జగన్ ని నమ్మే పరిస్థితులు లేవని ప్రజలు జగన్ గారి నిజస్వరూపాన్ని గ్రహించారని రాబోయే ఎన్నికల్లో వైసీపీకి ఘోర పరాభవం తప్పదని తెలియజేశారు.

54 వ డివిజన్ అధ్యక్షులు కంది రాజా గారు మాట్లాడుతూ ఈరోజు జనసేన పార్టీ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతిన మహేష్ గారి ఆధ్వర్యంలో 54వ డివిజన్లోని గాంధీ బొమ్మల సెంటర్ పరిసర ప్రాంతాలలో పర్యటించడం జరిగిందని ముఖ్యంగా ఈ డివిజన్లో అనేక సమస్యలు ఉన్నాయని ఇక్కడ రోడ్లు గాని డ్రైనేజీ సిస్టం గాని సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యంగా ఈ డివిజన్ తో కనెక్టివిటీ ఉన్నటువంటి 55, 56 డివిజన్లో లకి సంబంధించినటువంటి రోడ్లు సరిగా లేక ప్రజలు ఆ రోడ్లలలో తిరగలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అదేవిధంగా ఈ డివిజన్లోని ఏ ఇంటికి వెళ్లిన ప్రతి ఒక్కరు కూడా ఒకే మాట చెబుతున్నారని జగన్ మళ్లీ రాకూడదని ఆ పాలన మాకు వద్దని ప్రతి ఒక్కరు చెప్పున్నారని అదేవిధంగా ప్రజలందరూ కూడా మా నాయకులు పవన్ కళ్యాణ్ గారికి అదేవిధంగా ఈ నియోజకవర్గంలోని పోతిన మహేష్ గారికి అండగా నిలబడి రాబోయే రోజుల్లో జనసేన పార్టీని గెలిపించాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది.

మల్లేపు విజయలక్ష్మి గారు మాట్లాడుతూ ఈరోజు ఇంటింటికి రావే మన జనసేన ప్రభుత్వ కార్యక్రమాలు 54 డివిజన్లో ఇంటింటికి తిరగడం జరిగిందని ఇక్కడ ఉన్నటువంటి ప్రజలందరూ కూడా ఇప్పుడు ఉన్నటువంటి వైసీపీ ప్రభుత్వం పోవాలని మాకు జనసేన ప్రభుత్వం రావాలని మాకు బలంగా తెలియజేయడం జరిగిందని ముఖ్యంగా ఇక్కడ చాలామందికి పెన్షన్ సరిగా రావడం లేదని ముఖ్యంగా కరెంట్ బిల్లులుఎక్కువ వచ్చాయని



ఏదో ఒక వంక చెప్పి మా పెన్షన్లు రద్దు చేస్తున్నారని మేము ఒక్క అవకాశం అని వైసిపి ప్రభుత్వానికి అవకాశం ఇచ్చి మేము ఇబ్బంది పడుతున్నామని ఈసారి మేము ఆ ప్రభుత్వం యొక్క ఫ్యాన్ రెక్కలు విరగగొట్టే బాధ్యత కూడా తీసుకుంటామని అలాగే ఈసారి జనసేన పార్టీకి మా మద్దతు ఉంటుందని అదేవిధంగా పశ్చిమ నియోజకవర్గం లో పోతిన మహేష్ గారిని గెలిపించుకుంటామని ప్రజలందరూ కూడా మాకు చెప్పడం జరిగిందని మాట్లాడడం జరిగింది. . ఈ కార్యక్రమంలో పులిచేరి రమేష్ గారు, డివిజన్ అధ్యక్షులు సోమి గోవింద, ఏలూరు సాయి శరత్, సిగానంశెట్టి రాము , ఆకుల రవిశంకర్, , జగడం శ్రీనివాస్, ముద్దనా స్టాలిన్ శంకర్ సబిన్కర్ నరేష్, , తొత్తడి భరత్, బొద్దల శివ ,g పవన్, పోలిశెట్టి శివ, తదితరులు పాల్గొన్నారు

## టిడ్కో గృహప్రవేశాలు ఇంకెప్పుడు : విడివాడ రామచంద్రరావు

**తణుకు ( జనస్వరం )** : ఎన్నికల ముందు హామీలు ఇవ్వడం.. తర్వాత అడ్డగోలు వ్యవహారాలతో ప్రజల్ని ఇబ్బంది పెట్టడం.. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా ప్రజల జీవన ప్రమాణాలు మారడం లేదని తణుకు నియోజకవర్గ ఇంఛార్జ్ విడివాడ రామచంద్రరావు దుయ్యబట్టారు. తణుకు పట్టణంలోని అజ్జరంపుంత ఇందిరమ్మ కాలనీలలో కనీస సౌకర్యాలు లేవన్నారు.



టిడ్కో ఇళ్లలో గృహప్రవేశాలు ఎప్పుడో అర్థం కాని పరిస్థితులు ఉన్నాయన్నారు. తణుకు పట్టణ పరిధిలోని 7వ వార్డు పరిధిలో జనం కోసం జనసేన కార్యక్రమం నిర్వహించారు. అజ్జరంపుంత ప్రాంతంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ నాయకత్వ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొమిరెడ్డి శ్రీనివాస్, గుర్రె తులసీరామ్, పంతం నానాజీ, జవ్వాది ప్రసాదు, వెంపటాపు రమేష్, రిల్లు రాయుడు, మొఖమట్ల సతీష్, చివటం శీను, ఎండ్రా రత్న జ్యోతి, కామవరపు రూప, మంచం పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులు డంపింగ్ యార్డ్ తక్షణమే తొలిగించాలి : గర్భాన సత్తిబాబు

పాలకొండ ( జనస్వరం ) : నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు కూరంగి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నగర పంచాయతీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గారికి వినతి పత్రం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా మీడియా ముఖంగా సత్తిబాబు మాట్లాడుతూ పాలకొండ నగర పంచాయతీ వెంకంపేట, నీళ్ల ట్యాంకు వీధి, జంగాల వీధి, కొత్త వీధి, కోరాడ వీధి, యాతల వీధి, రెల్లి వీధి, గొల్ల వీధి, గొడగల వీధి, కోమటి పేట, ఎన్.ఎస్.ఎస్. కాలనీ, వీవర్సు కాలనీ, మొదలగు వీధులలో సేకరించిన చెత్తను గొడగల వీధి దరిలో గల చెరువు ప్రక్కన డంపింగ్ చేస్తున్నారు. దీని వలన మా ప్రాంతంలో గల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు ఈ ప్రాంత ప్రజలందరూ డిసెంబర్ నెల 2019 సం. లో డంపింగ్ యార్డ్ ఇచ్చట



ఏర్పాటు చేయవద్దని స్థానిక ప్రజలంతా నగర పంచాయతీ వారికి తెలియజేయడం జరిగింది. నగర పంచాయతీ వారు చేస్తున్న డంపింగ్ వలన, ఈ చెరువు నీరు కలుషితమై, దిగువన గల పంట పొలాలకు వెళ్లే సాగునీరు కూడా పూర్తిగా కలుషితం అవ్వడం వలన పంటలు పాడైపోతున్నాయి. డంపింగ్ యార్డ్ ను ఇచ్చట నుండి తొలగిస్తామని నేటికి 4 సంవత్సరాలు కావచ్చిన ఇప్పటికీ చెరువు పక్కన చెత్త వేయడం ఆపడం లేదు. నగర పంచాయతీ పారిశుధ్య సిబ్బంది సేకరించిన 10 ట్రాక్టర్లు పెట్టే చెత్తను డంపింగ్ యార్డ్ కు రోజు తరలిస్తుండడంతో ఈ చెత్త గుట్టల గుట్టలుగా పేరుకుపోతున్నవి. ఈ చెత్త మునిగిపోయి, కుళ్ళిపోయి దుర్గంధం వచ్చే దుర్వాసన ప్రబలి, దోమలు పురుగులు ప్రబలి, ఈ పరిసర పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు మలేరియా, కలరా, దగ్గు, జలుబు, విష జ్వరాలు వచ్చి ఈ ప్రాంత ప్రజలంతా ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున తమరు మా విన్నపాన్ని పరిశీలించి ప్రజారోగ్యము దృష్ట్యా త్వరితగతిని గొడగల వీధి ప్రాంతంలో చెత్తను డంపింగ్ చేయకుండా, సదరు డంపింగ్ యార్డ్ ను వేరేచోటుకు తరలించాలని కోరారు..

# బాలినేని బినామీల కబ్జాలపై, అక్రమాలపై విచారణకు రావాలి : పీతల మూర్తి యాదవ్




**విశాఖపట్నం ( జనస్వరం )** : వందల ఎకరాల ప్రభుత్వ భూములు ఆక్రమణ, వందల కోట్ల విలువైన మైనింగ్ అక్రమాలపై మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న సవాళ్లను స్వీకరించడానికి సిద్ధమని మరోమారు స్పష్టం చేస్తున్నాం. అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం చౌడపల్లి, ఒంగోలు కు ఆనుకుని ఉన్న వెంగముక్కలపాలెం శ్రీకర డెవలపర్స్ లేఅవుట్, బాలినేని వియ్యంకుడైన భాస్కర్ రెడ్డి స్వగ్రామమైన జరుగుమల్లి మండలం కే బిట్రగుంట గ్రామ పరిసరాల్లో కబ్జాలపై ఇప్పటికైనా నిష్పక్షపాతంగా విచారణకు ఆదేశించాలి. బాలినేని శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ పెద్దలను బ్లాక్ మెయిల్ చేయడం, ఫిర్యాదుదారులను బెదిరించటం, నియోజకవర్గంలో సానుభూతి మాటలు మానేసి ఆరోపణలపై నిజాయితీగా విచారణ కోరాలి.

**ప్రకాశం జిల్లాలో కుండా భాస్కర్ రెడ్డి కబ్జా ఖాతాలో మరో 160 ఎకరాలు**

ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకల గ్రామంలో కుండా భాస్కర్ రెడ్డి , ఆయన బినామీల పేరిట 140 ఎకరాల్లో రొయ్యల చెరువులు ఉన్నాయి. 140 ఎకరాలకే పట్టాలు ఉండగా భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు వందల ఎకరాలకు పైగా విస్తీర్ణం లో రొయ్యల సాగు జరుగుతోంది. భాస్కర్ రెడ్డి స్వగ్రామమైన కే బిట్రగుంటకు సమీపం లోని ఈ భూములను విభజించి ఆయన ఎకరాకు సంవత్సరానికి 60 వేల రూపాయలు చొప్పున లీజులకు ఇచ్చారు. పట్టా పొందిన భూమి 140 ఎకరాలు కాగా ఆయన లీజులకు ఇచ్చిన భూమి విస్తరణ 300 ఎకరాలు. పాకల గ్రామ సర్వేనెంబర్ 213 నుంచి 220 వరకు, 323 నుంచి 344 వరకు ఈ భూములు ఉన్నాయి పాకల గ్రామంలో రెవెన్యూ రికార్డుల ప్రకారం 200 ఎకరాలకు పైగా ప్రభుత్వ ఖాళీ స్థలాలు చెరువులు కాలువలు ఉన్నాయి. వీటన్నింటినీ భాస్కర్ రెడ్డి తన రొయ్యల చెరువుల్లో కలిపేసుకుని అక్రమంగా లీజు లకు ఇచ్చేశారు. తన పైన తన బంధువుల పైన కబ్జా ఆరోపణలు నిరూపించాలని సవాలు విసురుతున్న బాలినేని పాకల రొయ్యల చెరువులపై బహిరంగ విచారణకు సిద్ధం కావాలని సవాల్ విసురుతున్నాం. ఇందులోని పట్టా భూముల్లో కూడా పలు అక్రమాలు జరిగాయన్న ఫిర్యాదులు ఉన్నాయి. గత 12 సంవత్సరాలుగా ఇందులో కొంత భాగం భూములకు లేని పట్టాలు బాలినేని 2019లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాతే రాజకీయ ఒత్తిడితో పుట్టుకొచ్చాయి. జిల్లా యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**వెంగముక్కలపాలెం అక్రమాలు నిజం కాదా..? విచారణకు బాలినేని సిద్ధమా?**

ఒంగోలు నగర శివారులోని వెంగముక్కలపాలెంలో బాలినేని బినామీ భాస్కర్ రెడ్డి వేసిన 40 ఎకరాల శ్రీకర ఎంపైర్ లేఔట్ లో అక్రమాలపై బాలినేని నోరు విప్పక పోవటం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇందులోని 30 సెంటుల చెరువు భూమిని, పల్లంలో వున్న మొత్తం లేఔట్ ను ఎర్రజర్ల, సర్వే రెడ్డి పాలెం గ్రామాల నుంచి అక్రమంగా రెండు లక్షల యూనిట్ల మట్టిని తవ్వుకు వచ్చి నింపిన మాట నిజం కాదా.? ప్రభుత్వానికి కేవలం పది లక్షల రూపాయలు చెల్లించి 30 కోట్ల రూపాయల మట్టిని తరలించడంపై విచారణకు సిద్ధమా . ? ఇదే లేఔట్ లో కాంపౌండ్ వాల్ నిర్మించిన స్థలం ఆర్ అండ్ బి దీ, నీటిపారుదల శాఖకు చెందినదని స్థానికులు మార్చి 27వ తేదీన జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తే ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వ పెద్దలే చెప్పాలి. ఒంగోలు జాతీయ రహదారి కి ఆనుకుని ఉన్న ఈ లేఔట్ లో 5 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములు కబ్జా అయ్యాయని, విచారణకు సిద్ధమని మరో మారు స్పష్టం చేస్తున్నాం.

**గ్రానైట్ డంపులు స్వాధీనం చేసుకోలేదా?**

బాలినేని శ్రీనివాస్ రెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో సుమారు డజను గ్రానైట్ క్వారీల డంపులను స్వాధీనం చేసుకున్నట్టు ఆరోపణలు వచ్చాయి. బ్లాక్ గాలక్సీ గ్రానైట్ కి పేరు మోసిన ప్రకాశం జిల్లా చీమకుర్తి పరిసర ప్రాంతాల్లో గ్రానైట్ క్వారీ ల యజమానులను బెదిరించి, విజిలెన్స్ తో దాడులు చేయిస్తామని భయపెట్టి బాలినేని స్వాధీనం చేసుకున్నారని, ఆయన అనుచరుల వాటిని నిర్వహిస్తున్నారని స్పష్టం చేస్తున్నాం. వీటిలో వచ్చే వ్యర్థాలు అన్నింటిని డంపుగా వేసి వ్యాపారుల తర్వాత వాటిని అమ్ముకుంటారు. బాలినేని వారిని బెదిరించి ఆ డంపులను తన స్వాధీనంలోకి తెచ్చుకున్నారని ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తున్నాం. వీటితోపాటు అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం చౌడపల్లి లో కుండా భాస్కర్రె డ్డి వేసిన లేఔట్ లో 25 ఎకరాల ప్రభుత్వ అటవీ శాఖ భూములు కబ్జా అయ్యాయని సర్వే నెంబర్లతో సహా విశాఖలోవి విఎంఆర్డీఏ కమీషనర్ కు, ఫారెస్ట్ అధికారులకు నెలరోజుల క్రితం ఫిర్యాదు చేసిన జాయింట్ సర్వే కు వారెవరు సిద్ధం కాలేదు. బాలినేని రాజకీయ ఒత్తిడితోనే సర్వే ను అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఒకపక్క విచారణకు రాకుండా అధికారం అడ్డుకుంటూ మరోపక్క బెదిరింపులకు, సానుభూతికి ప్రయత్నించడం ఏమి రాజకీయమో అర్థం చేసుకోవాలి.

**నరసరావుపేట ఫార్మా పైనా విచారణ జరపాలి**

తీవ్రవాదుల కు నిషేధిత మందులు సరఫరా చేసి కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు ను ఎదుర్కొంటున్న సేఫ్ ఫార్మా వ్యవహారాలలో బాలినేని శ్రీనివాసరెడ్డి ఆయన బినామీల ప్రమేయం పై విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాం. బాలినేని సంబంధిత శాఖల మంత్రిగా వున్న సమయంలోనే ఈ కంపెనీ యాజమాన్యం మారింది. ప్రకాశం జిల్లా కు చెందిన బాలినేని అనుయాయుల చేతికి వచ్చింది. దీనిపై విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి. బాలినేని ఆయన బినామీ అయిన కుండా భాస్కర్ రెడ్డి బ్లాక్ మెయిలింగ్ రాష్ట్ర ప్రభుత్వం పెద్దలకు లొంగకుండా వీరి అక్రమాలపై విచారణ జరిపి మీరు కబ్జాలోని ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అక్రమ మైనింగ్ పై చట్ట ప్రకారం అపరాధరుసులు విధించి వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

# కష్టాల్లో ఉన్న వారికి జనసేన పార్టీ అండ : యుగంధర్ పొన్న



**కార్వేటి నగరం ( జనస్వరం )** : కేఎం పురం గ్రామపంచాయతీ., కేఎం పురం ఏ ఏ డబ్ల్యు గజేంద్ర కు వీల్ చైర్ ప్రధాన ఉత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నడవలేని వ్యక్తి గజేంద్రకు వీల్ చైర్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా ఉండి, వారి కన్నీరు తుడవడమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఓటు బ్యాంకు రాజకీయం మాకొద్దు, సేవా రాజకీయమే ముద్దు అని తెలియజేసారు. తద్వారా శాశ్వత రాజ్యాధికార స్థాపనే ధ్యేయం అని ధీమా వ్యక్తం చేసారు. ప్రజలకు అంతిమ అధికారం అందించడమే జనసేన లక్ష్యమని తెలిపారు. ఒకసారి పవన్ కళ్యాణ్ కి అవకాశం ఇవ్వండి రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందే విధంగా చేస్తామని, నియోజకవర్గంలో వాడ వాడల అభివృద్ధి చేస్తామని, ఇదివరకు ఎవరు చేయని చేయలేని బృహత్తరమైన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. జనం కోసం జనసేన కార్యక్రమంలో గుర్తించిన సమస్యలపై పరిష్కారం దొరికేంతవరకు అవిశ్రామ కృషి చేయడానికి జనసేన పార్టీ సిద్ధంగా ఉందని, బాదిత కుటుంబాలకు జనసేన ఎల్లప్పుడు అండగా ఉంటుందని, ప్రజా సమస్యలపై పోరాడుతూ, ఆ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కూడా వీరోచితమైన పోరాటం చేయడానికి జనసేన సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ గ్రామంలో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరించేంత వరకు మీకు జనసేన అండదండలు ఎల్లప్పుడూ ఉంటుందని గ్రామస్తులకు తెలిపారు. ఎప్పటికప్పుడు మండల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శోభన్ బాబు, ఉపాధ్యక్షులు విజయ్, సురేష్ రెడ్డి, సెల్వి, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, మండల కార్యదర్శులు మధు, నవీన్, వినోద్, మోహన్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, టౌన్ కమిటీ కార్యదర్శి మీనా, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జనచైతన్య శంఖారావు కార్యక్రమం 19వ రోజు



**ఏలూరు ( జనస్వరం )** : ప్రజా సమస్యలపై జనసేన పోరుబాట లో భాగంగా ఈరోజు ఏలూరు నియోజకవర్గంలోని 13,15 వ డివిజన్లోని జలాపహరేశ్వర కాలనీ,ప్రశాంత్ నగర్ ఏరియా లో రెడ్డి అప్పల నాయుడు పర్యటించారు..ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ఈ డివిజన్లో చాలా తీవ్రమైన సమస్యలు ఉన్నాయి.. ప్రధానంగా డ్రైనేజీ సమస్య రోడ్డు సమస్య, అలాగే మంచినీటి సౌకర్యం లేదు.. ఈరోజున ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఉపాధిని కోల్పోయామని కరెంట్ బిల్ చూస్తే తీవ్ర స్థాయిలో ఉన్నాయని అన్నారు.. ఇంటి పన్నుల సమస్య అనేది చాలా తీవ్రంగా ఉంది.. ఇది కాకుండా అనేక రకాలుగా పన్నులు వసూలు చేస్తున్నారు.. అన్ని రకాల పన్నుల భారాలతో ప్రజల్ని పీడిస్తున్నారు.. ప్రజలంతా తీవ్ర మనోవేదన తో ఉన్నారు..ఇది చాలదన్నట్లుగా జగనన్న నువ్వే మా భవిష్యత్తు అనే స్టిక్కర్ మా ఇంటి ముందు బలవంతంగా అతికిస్తున్నారు స్టిక్కర్లను ఎవరైనా పీకితే సంక్షేమ పథకాలు తొలగిస్తామని బెదిరిస్తున్నారు..అన్ని రకాలుగా ఈ వైసీపీ ప్రభుత్వం ప్రజలను వంచనకు గురిచేస్తుంది.. ఈ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పే రోజులు అతి దగ్గరలోనే ఉందని ఈ సందర్భంగా హెచ్చరించారు.. ఎప్పుడు ఎలక్షన్ వస్తాయో అని ఎప్పుడు ఈ జగన్ బాబుని ఇంటికి పంపిస్తామని ఆలోచనతో ప్రజలు ఉన్నారు.. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం పెంచిన ఆ పన్నులను తక్షణమే రద్దు చేయాలని అదేవిధంగా చెత్త పన్ను ని రద్దు చేయాలని ఏలూరు జనసేన పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నాం..సామాన్యులు ఉండే పరిస్థితి లేదని అన్నారు..

# జనచైతన్య శంఖారావు కార్యక్రమం 19వ రోజు



**రాజమండ్రి ( జనస్వరం )** : ధవలేశ్వరం బి.ఎస్.అర్ కాలనీ కొత్తపేట ఏరియాలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ గారు తలపెట్టిన జనచైతన్య శంఖారావు కార్యక్రమం 19వ రోజు ప్రారంభించటం జరిగింది ఈ ప్రాంతంలో అడుగడుగునా సమస్యలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు డ్రైనేజీ వ్యవస్థ మరీ అధ్వానంగా ఉంది దోమలు మరియు మురికి నీటితోటి కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు సరిగా వెలగని స్ట్రీట్ లైట్స్, మంచినీటి సౌకర్యం కూడా సరిగా లేని పరిస్థితిలో కాలనీవాసులు ఉన్నారు వీరితో దుర్గేష్ గారు మాట్లాడుతూ ఈ సమస్యలన్నీ తీరుస్తానని తొందరలోనే జనసేన పార్టీ అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి అధికారం రాబోతుందని మీకు అన్ని సమస్యలు తీరతాయని శ్రీ దుర్గేష్ గారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ మండల ప్రెసిడెంట్ చప్పా చిన్నారావు గారు జిల్లా కార్యదర్శి వీర ప్రకాష్ గారు దూది సాయి గారు మట్టపర్తి నాగరాజు గారు శివారెడ్డి గారు అల్లంపల్లి ప్రసాద్ గారు వేమగిరి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కొప్పిశెట్టి రాజేష్ గారు జంగా వినోద్ గారు ఆవాల శివ గారు ఆటో బుజ్జి గారు వెంకన్న గారు సులేమాన్ గారు రాఖి గారు మరియు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.